మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 16 బుధవారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 30

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033



# మంత్రి వర్గ విస్తరణం?

- నెలాఖరులోగా మంత్రి విస్తరణ జరిగే ఛాన్స్
- విస్తరణపై ఏఐసీసీతో చర్చించేందుకు ఢిల్లీకి సీఎం
- విస్తరణ జరగుతోందంటూ టీపీసీసీచీఫ్ ప్రకటన
- ఆశావహుల్లో చిగురిస్తున్న కొత్త ఆశలు
- 4-6 కొత్త మంత్రులకు అవకాశం

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
తెరపైకి కేబినెట్ విస్తరణ.. కాబోయే మంత్రులు వీరేనా..? ఈ నెలాఖరులోపే విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లుగా ఆ పార్టీ వర్గాలు సైతం చెబుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం కేబినెట్ విస్తరణపై ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురించాయి. మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు ప్రచారం జరుగుతుండడంతో వారి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారు. అందులోనూ నిన్న పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలతో కేబినెట్ విస్తరణ ఇక ఎంతో దూరంలో లేదన్నది స్పష్టమైంది. ఈ నెలాఖరులోపే విస్తరణ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లుగా ఆ పార్టీ వర్గాలు సైతం చెబుతున్నాయి. గత డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఆ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరో నలుగురికి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ కూడా అదే ఆలోచనతో ఉన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే కసరత్తు కూడా పూర్తిచేసినట్లుగా తెలుస్తోంది. ఆ నలుగురి పేర్లు కూడా ఇప్పటికే ఫైనల్ అయినట్లుగానూ సమాచారం. మొన్నటివరకు జమ్మూకశ్మీర్, హర్యానా ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పెద్దలు అంతా ఎన్నికల బిజీలో ఉండిపోయారు. దాంతో వారు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణను పెద్దగా పట్టించుకోలేదు.

# ఏపీ మహిళలకు మరో శుభవార్త!

- మహిళలకు మరో పథకాన్ని తెచ్చిన సీఎం
- కిట్‌తోపాటు రూ.5వేలు
- ఎన్టీఆర్ బేబీకిట్ల పథకాన్ని తిరిగి పునరుద్ధరణ
- తమిళనాడు,జార్కండ్ తదితర రాష్ట్రాల్లో అమలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నారా చంద్రబాబునాయుడు అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాతినిధ్యం కల్పిస్తున్నారు.
గతంలో ఆయన అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చేవారు. అయితే రాజకీయాల్లో చోటుచేసుకున్న మార్పుల వల్ల సంక్షేమం తప్పనిసరి అని ఆయన భావిస్తున్నారు. దీనిలో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. తాజాగా మహిళల కోసం మరో పథకాన్ని ప్రవేశపెడుతున్నారు. 2014-19 మధ్యకాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన ఎన్టీఆర్ బేబీకిట్ల పథకాన్ని తిరిగి పునరుద్ధరించబోతున్నారు.
జిప్ బ్యాగ్‌లో అందిస్తారు..కొన్నాళ్ల కిందట వైద్య, ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశంలో కూడా బేబీకిట్ల అమలు పథకం చర్చకు వచ్చింది. తాజాగా దీన్ని త్వరలోనే అమలు చేయబోతున్నారు. బాలింతలకు ఇచ్చే బేబీ కిట్లలో చిన్న పిల్లలకు ఉపయోగించే సబ్బు, దోమతెర, దుప్పటి, డైపర్స్, న్యాప్ కిన్, లోషన్, పౌడర్, స్లీపింగ్ బెడ్స్ ఉంటాయి. వీటిని జిప్ బ్యాగ్ లో పెట్టి వారికి అందజేసేవారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని రద్దు చేసింది. దీంతో ఈ

# వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక

- రెండు చోట్లా పోటీ చేసి గెలిచిన రాహుల్
- వయనాడ్ స్థానానికి రాజీనామా
- రాయబరేలీకే రాహుల్ పరిమితం
- వయనాడ్ నుంచి పోటీకి ప్రియాంక సిద్ధం
- తాజాగా ఉప ఎన్నిక ప్రకటనతో రంగంలోకి

2



**వయనాడ్-నవభూమిబ్యూరో:** రాహుల్ గాంధీ రాజీనామాతో కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. తాజాగా ఈ స్థానం నుంచి ప్రియాంక గాంధీ బరిలోకి దిగబోతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం మంగళవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించింది. కాగా, గత లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండుచోట్ల పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయబరేలీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి.. రెండు చోట్లా గెలిచారు. దీంతో వయనాడ్‌కు రాజీనామా చేశారు. తాజాగా.. వయనాడ్ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘంమంగళవారం విడుదల చేసింది. నవంబర్ 13న ఉప ఎన్నిక జరుగనుంది. వయనాడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా 48 అసెంబ్లీ, రెండు లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నిక జరుగనుంది. వీటన్నింటికి అక్టోబర్ 18న నోటిఫికేషన్, నవంబర్ 13న ఉప ఎన్నిక, నవంబర్ 23న ఫలితాలు విడుదల చేయనున్నారు. కాగా, తొలిసారి ప్రియాంక గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తుండటం విశేషం.

# కేటీఆర్‌కు షాక్!

- ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు
- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌పై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మహిళా నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు
- రూ. 25,000 కోట్ల బ్యాగ్‌ను ఢిల్లీకి పంపేందుకే మూసీ
- నిర్వాసితుల్ని తరిమేస్తున్నారని రేవంత్‌పై కేటీఆర్ ఆరోపణ

2



**ఆదిలాబాద్-నవభూమిబ్యూరో**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఆదిలాబాద్ జిల్లాలో కేసు నమోదైంది. మూసీ ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఫిర్యాదు రావడంతో ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు పోలీసులు సోమవారం (అక్టోబర్ 14) రోజున ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.
కేటీఆర్‌పై బీఎన్ఎస్‌లోని 352, 353(2), 356(2) సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. వివరాలు.. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌పై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ ఉట్నూరు పోలీసులకు అక్టోబర్ 3వ తేదీన ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ మహిళా నాయకులతో కలిసి సీఐని కలిసి ఫిర్యాదు అందజేశారు. ఆ ఫిర్యాదులో సుగుణ మూసీ ప్రక్షాళనకు సంబంధించి కాంగ్రెస్‌పై కేటీఆర్ చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు. 'కేటీఆర్ బంజారాహిల్స్‌లోని తన పార్టీ కార్యాలయంలో, కిషన్‌బాగ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 'అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చారు.. ఆ హామీలన్నీ పక్కనబెట్టి అతడు (రేవంత్) ఈరోజు మూసీ నదిపై పడ్డాడు. ఎందుకో తెలుసా?.. అతని కుర్చీని కాపాడుకోవడానికి.. రూ. 1,50,000 కోట్ల ప్రాజెక్ట్‌లో రూ. 25,000 కోట్ల బ్యాగ్‌ను ఢిల్లీ కాంగ్రెస్‌కు పంపాలి. అందుకే మిమ్మల్ని తరిమేస్తున్నారు' అని అన్నారు"అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆత్రం సుగుణ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా కేటీఆర్ అబద్దాలు మాట్లాడుతున్నారని.. తద్వారా తెలంగాణ ప్రజలకు రాంగ్ సిగ్నల్ ఇస్తున్నారన్నాని ఆత్రం సుగుణ ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడుతున్నారని.. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రిపై ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేశారని, ఇలా చేయడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగించి పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే అవకాశం ఉందన్నారు. అందువల్ల కేటీఆర్‌పై చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఇక, పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. రాబోయే

# లిక్కర్ షాపులపై మంత్రుల నజర్

- మంత్రి నారాయణ 100 దరఖాస్తులు చేస్తే దక్కినవి మూడే
- పార్టీ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకోసమేనన్న మంత్రి
- మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు,టీడీపీ నేతల దరఖాస్తులు
- బీనామీ పేర్లతో మరికొందరు మంత్రులు దరఖాస్తులు
- తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ దక్కించుకున్నవి 15 షాపులు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ షాపుల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యింది. 26 జిల్లాల పరిధిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో సోమవారం లాటరీ ద్వారా 3,396 దుకాణాలకు ఎంపిక నిర్వహించారు.
వీటిలో 10.20% (345 షాపులు) మహిళలు దక్కించుకున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ లాటరీ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.
ఇక రాష్ట్రంలోనే అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లా వత్సవాయిలోని 96వ నంబరు దుకాణానికి 132.. 97వ నంబరు దుకాణానికి 120.. పెనుగంచిప్రోలులోని 81వ నెంబరు దుకాణానికి 110 దరఖాస్తులు వచ్చాయి. అయితే.. అనూహ్యంగా ఈ మూడు షాపుల లైసెన్సులు లాటరీలో తెలంగాణ రాష్ట్రం వారినే వరించడం గమనార్హం.
ఇక ఈ విషయంలో రాజకీయ నాకులూ పలు దుకాణాలు దక్కించుకున్నారు. ఇందులో భాగంగా... అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాస్ ధర్మవరం నియోజకవర్గంలో ఐదు దుకాణాలు దక్కించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి ప్రధాన అనుచరులకు.. మడకశిర నియోజకవర్గంలో నాలుగు దుకాణాలు లభించాయి.
ఇదే క్రమంలో చాలా మంది నేతలు ప్రయత్నించినప్పటికీ వరించలేదని అంటున్నారు!

# ఏపీకి వెళ్లాల్సిందే

- ఐఏఎస్‌లకు కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) ఆదేశం
- ఉమ్మడి ఏపీ విభజన తర్వాత ఎవరికి ఇష్టమొచ్చిన రాష్ట్రాల్లో వారు పని చేస్తున్న ఐఏఎస్,ఐపీఎస్‌లు
- కేటాయించిన రాష్ట్రాలకే వెళ్లాలని కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులు

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**
ఏపీకి వెళ్లాల్సిందే.. ఆ ఐఏఎస్‌లకు 'క్యాట్' ఆదేశం క్యాట్‌ను ఆశ్రయించిన వారిలో తెలంగాణలోని ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ, తెలంగాణకు కేటాయించినా ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. ఉమ్మడి ఏపీ విభజన సమయంలో ఏపీకి, తెలంగాణకు కేటాయించిన ఐఏఎస్ , ఐపీఎస్‌లలో కొందరు తమకు నచ్చిన రాష్ట్రాల్లో పనిచేస్తున్నారు. అయితే.. అలా కుదరదని, విభజన సమయంలో కేటాయించిన రాష్ట్రానికే వెళ్లాలని ఇటీవల కేంద్ర హెూం శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే.. దీనిని సదరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. కేంద్రం పరిధిలోని డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్(డీవోపీటీ) తమ బదిలీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించిందని.. తమ వాదనను పరిగణనలోకి తీసుకోలేదని సదరు ఐఏఎస్‌లు క్యాట్ ముందు పేర్కొన్నారు. వరుసగా 4 సెంచరీలు.. టీమ్ ఇండియాలోకి వచ్చేస్తున్నాడు 'అభిమన్యుడు' క్యాట్‌ను ఆశ్రయించిన వారిలో తెలంగాణలోని ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ, తెలంగాణకు కేటాయించినా ఏపీలో పనిచేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. డీవోపీటీ ఆదేశాల మేరకు ఈ నెల 16(బుధవారం) రిలీవ్ కావాల్సి ఉందని.. దీనిని రద్దు చేయాలని కోరారు. అంతేకాదు.. డీవోపీటీ ఏకసభ్య కమిషన్ వేసి.. దాని ప్రకారం నిర్ణయం తీసుకుందని ఐఏఎస్‌ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. కానీ, వాస్తవానికి డీవోపీటీనే నేరుగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో డీవోపీటీ ఆదేశాలు రద్దు చేయాలన్నారు. విమానాల చక్కర్లు..మరో యుద్ధమే? అయితే.. దీనికి క్యాట్ అంగీకరించలేదు. కీలకమైన రెండు ప్రశ్నలను సంధించింది. 1) డీవోపీటీ ఏకసభ్య కమిషన్ వేసిన విషయం తెలిసినప్పుడు.. అప్పుడే క్యాట్‌ను ఎందుకు ఆశ్రయించలేదని ప్రశ్నించింది. 2) ఏపీలో వరదలు, విపత్తుల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సేవ చేయాలని మీకు లేదా? అని ఐఏఎస్ తరఫున న్యాయవాదులకు ప్రశ్నలు సంధించింది. అయితే.. ఆయా ప్రశ్నలకు న్యాయవాదులు మౌనంగా ఉండడంతో.. క్యాట్

# రెండురోజుల్లో అత్యాచార నిందితుల పట్టివేత

- అత్తాకోడళ్లపై అత్యాచార కేసులో విస్తుపోయే వాస్తవాలు
- చిక్కిన నిందితుల్లో ఒకరిపైనే 32 కేసులు
- ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి త్వరగా శిక్షలు
- నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారన్న హెూంమంత్రి
- మహిళలను హింసించే కేసులో జాప్యం లేకుండా ప్రత్యేక కోర్టు

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఎపిలోని శ్రీసత్యసాయి జిల్లాలో సంచలనం రేపిన అత్తాకోడళ్లపై అత్యాచార కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దర్యాప్తులో వెలుగు చూస్తున్న అంశాలను చూసి పోలీసులే షాక్ తింటున్నారు.
ఈ కేసులో నిందితులను 48 గంటల్లోనే పట్టుకున్నామని హెూంమంత్రి అనిత ప్రకటించారు. నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారని వెల్లడించారు. చిక్కిన నిందితుల్లో ఒకరిపైనే ఏకంగా 32 కేసులు ఉన్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ కేసు విచారణకు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసిన ప్రభుత్వం వారికి త్వరగా శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతి భద్రతల కాపడటమే ప్రధాన లక్ష్యంగా తాము పని చేస్తున్నామని అని వెల్లడించారు.
అందుకే నేరాలు తగ్గించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నేరాలు జరిగినా నిందితులను త్వరగా పట్టుకొని శిక్షలు పడేలా చూస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా మహిళ భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. మహిళలను హింసించే కేసులో జాప్యం జరగకుండా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడిన ఘటనలపై చాలా సీరియస్‌గా ఉంటున్నామన్నారు. సత్యాసాయి జిల్లాలో జరిగిన ఘటనపై కూడా నేరుగా ముఖ్యమంత్రి



# అల్పపీడనం ప్రభావంతో.. తెలంగాణలో నాలుగు రోజుల వానగండం..!

**హైదరాబాద్-నవభూమి:** అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కొనసాగుతున్నాయి. పలు జిల్లాల్లోని సోమవారం మోస్తరు వర్షాలు కురిశాయి. మరో వైపు రాగల నాలుగు రోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు ఉపసంహరించుకున్నాయని.. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 24గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి వాయుగుండం నైరుతి బంగాళాఖాతంలో బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలవైపుగా ప్రయాణించే అవకాశం ఉందని అంచనా వేసింది. మంగళవారం నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. గురువారం రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.



## రాష్ట్ర పక్షి పాలపిట్టను బంధించిన జగ్గారెడ్డి.. వన్యప్రాణి సంరక్షకులు ఫైర్



**సంగారెడ్డి-నవభూమి:** కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి.. మరో వివాదంలో చిక్కుకున్నారు. దసరా పండుగ రోజున రాష్ట్ర పక్షి పాలపిట్టను బంధించారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఓ బోనులో పాలపిట్టలను బంధించి.. ప్రజలకు బహిరంగంగా జగ్గారెడ్డి చూపించారు.
ఈ దసరా వేడుకల్లో జగ్గారెడ్డితో పాటు ఆయన భార్య, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా రెడ్డి, కూతురు జయా రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి కూడా పాల్గొన్నారు. వీళ్లు కూడా పాలపిట్టలను తమ చేతుల్లో పట్టుకుని వేదికపై నిల్చున్నారు. ఇలా వన్యప్రాణులను బంధించడం వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం నేరం అని వన్యప్రాణి సంరక్షకులు పేర్కొంటున్నారు. ఇక జగ్గారెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాలపిట్టలను బంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చాలా మంది జగ్గారెడ్డి కుటుంబ సభ్యులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. తెలంగాణ వైల్డ్ లైఫ్ చీఫ్ వార్డెన్ సుభద్రా దేవికి వన్యప్రాణి సంరక్షకులు ఫిర్యాదు చేశారు. దసరా పండుగ నేపథ్యంలో పాలపిట్టలను బంధించొద్దని తెలంగాణ అటవీ శాఖ పౌరులను హెచ్చరించినప్పటికీ, ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

## సర్టిఫికెట్లు ఇస్తేనే ఇక్కడి నుంచి కదులుతా.. తహసీల్దార్ కార్యాలయంలో యువతి నిరసన..




**జోగులాంబ గద్వాల -నవభూమి:** సర్టిఫికెట్లు ఇస్తేనే ఇక్కడి నుంచి కదులుతానని, అంతవరకు వెళ్లే ప్రసక్తే లేదని ఓ యువతి తహసీల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. జోగులాంబ గద్వాల జిల్లానారాయణపురం గ్రామానికి చెందిన హైమావతి అనే యువతి ఓబీసీ, కుల, ఆదాయ ధృవీకరణ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే తనకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులు వారం రోజుల పాటు కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆరోపించింది. తనకు సర్టిఫికెట్లు జారీ చేస్తే తప్పా ఇక్కడ నుంచి కదలనని తహసీల్దార్ కార్యాలయంలో బైఠాయించింది. దీంతో మానవపాడు తహశీల్దార్ వహీదా యువతిని సముదాయించి సర్టిఫికెట్లను జారీ చేశారు. సర్టిఫికెట్లు కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని తహశీల్దార్‌ను నిలదీసిన యువతి. సర్టిఫికెట్లు ఇస్తేనే ఇక్కడి నుంచి కదులుతానని సర్టిఫికెట్లను ఇప్పించుకున్న యువతి.

## గోనె సంచిలో బాలిక మృతదేహం.. మేడ్చల్ పీఎస్ పరిధిలో ఘటన



**హైదరాబాద్-నవభూమి:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోనె సంచిలో బాలిక మృతదేహం (లభించడం స్థానికంగా కలకలం రేపింది. గుండ్లపోచం పల్లి మున్సిపాలిటీ బాసరగుడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచార మిచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేశారా? అనే కోణంలో సైతం పోలీసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గచ్చిబౌలిలో దారుణం.. యువతిపై ఆటో డ్రైవర్ లైంగికదాడి



**హైదరాబాద్-నవభూమి:** పదేండ్ల పాటు ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌లో.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యం నేరాలు జరుగుతూనే ఉన్నాయి. పోలీసుల నిఘా వైఫల్యంతో దొంగతనాలు, హత్యలు, లైంగికదాడులు, మహిళలపై వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. సోమవారం తెల్లవారుజామున సికింద్రాబాద్ మోండామార్కెట్ ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన ఘటన మరువకముందే.. గచ్చిబౌలిలో దారుణం చోటుచేసుకున్నది. ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న యువతిపై ఆటో డ్రైవర్ లైంగికదాడికి పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారుజామున 2.30గంటలకు ఆర్‌సీ పురం వద్ద బాధిత యువతి ఓ ఆటోలో ఎక్కింది. అయితే మసీద్‌బండ ప్రాంతంలో ఆటో డ్రైవర్ ఆమెను అత్యాచారం చేశాడు. అనంతరం ఆమెను అక్కడే వదిలేసి వెళ్లాడు. దీంతో ఆమె గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుని కోసం గాలిస్తున్నారు.

# రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం: సీఎం రేవంత్



**వికారాబాద్-నవభూమి:** రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. "హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారు" అని సీఎం రేవంత్ విమర్శించారు.

# గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్




**హైదరాబాద్-నవభూమి:** గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి.
అందుబాటులోకి హాట్ టికెట్లు...మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## ఏపీ మహిళలకు మరో శుభవార్త!

**(1వపేజీ తరువాయి)** పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టే యోచనలో ముఖ్యమంత్రి అధికారులకు సాధ్యాసాధ్యాలపై ఆదేశాలను జారీచేశారు. ఒక్కొక్కరికి రూ.1300 ఖర్చు..వారంతా పొరుగునే ఉన్న తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, జార్కండ్ రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతున్న తీరును పరిశీలించి నివేదిక తయారుచేశారు. ఈ పథకం కింద ఆయా రాష్ట్రాల్లో ఒక్కొక్కరికి ఖర్చు రూ.1300 అవుతోంది. మహిళలు ప్రసవమైన తర్వాత బిడ్డలకు ఎటువంటి ఇన్ ఫెక్షన్లు సోకూడదనే ఉద్దేశంతో ఈ కిట్లను అందజేయనున్నారు. ఈ పథకంతోపాటు రాష్ట్రంలో ఆసరా కింద బాలింతలకు రూ.5వేలు ఇచ్చే పథకాన్ని ఇప్పటికే కొనసాగిస్తోంది. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన బెడ్ షీట్లు అందివ్వబోతున్నారు. నియోజకవర్గాల స్థాయిలో పీపీపీ విధానంలో ఆసుపత్రులను ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. ఫీడర్ అంబులెన్స్ కు, సాధారణ అంబులెన్స్ కు మధ్య అనుసంధానతను కూడా పెంచబోతున్నారు.

## లిక్కర్ షాపులపై మంత్రుల నజర్

**(1వపేజీ తరువాయి)** అయితే... ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రివర్యులు, ప్రముఖ విద్యావేత్త పొంగూరు నారాయణ సుమారు రెండు కోట్ల రూపాయలతో ఏకంగా 100 దరఖాస్తులు వేశారు. అయితే వారికి మొత్తంగా మూడు దుకాణాలే దక్కాయి!
అవును... ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తన విజయం కోసం పనిచేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల కోసం మంత్రి నారాయణ నెల్లూరు జిల్లాలో రూ.2 కోట్లతో మద్యం షాపులకు 100 దరఖాస్తులు వేశారు. అయితే... వారికి మొత్తంగా మూడు లిక్కర్ షాపులు లభించాయి. దీంతో.. ఒక్కో దుకాణాన్ని ఐదుగురు చొప్పున మొత్తం 15 మంది నడుపుకునేలా ఆ లైసెన్సులు కార్యకర్తలకు అప్పగించారు!

## రెండురోజుల్లో అత్యాచార నిందితుల పట్టివేత

**(1వపేజీ తరువాయి)** చంద్రబాబే జిల్లా ఎస్పితో మాట్లాడి కేసులో నిందితుల వివరాలు తెలుసున్నారని వారిని వెంటనే పట్టుకోవాలని ఒత్తిడి తెచ్చారన్నారు. అందుకే సాంకేతికతను ఉపయోగించి నిందితులను 48 గంటల్లో చట్టం ముందు నిలబెట్టామని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రార్థనామందిరాల పరిరక్షణకు కూడా చర్యలు తీసుకుంటున్నట్టు అనిత వెల్లడించారు. అందుకే ప్రతి ప్రార్థనా మందిరం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే టైంలో రాష్ట్రంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో అలాంటి అనవాలులేకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. విద్యాసంస్థలతోపాటు హాస్టల్స్ వద్ద కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు.

## ఏపీలో జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులు

**అమరావతి-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ లో జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి జిల్లాకు ఒక మంత్రిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ఏపీలోని ఇరవై ఆరు జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమించారు.

## 16 నుంచి ఏపీలో కొత్త లిక్కర్ పాలసీ

**అమరావతి-నవభూమి:** ఏపీలో నూతన మద్యం పాలసీకి ఇటీవల ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరించింది. లాటరీ డ్రా నిర్వహించి మద్యం షాపులను విజేతలకు కేటాయించారు. ఏపీలో నూతన మద్యం పాలసీకి ప్రభుత్వం తేదీ ఖరారు చేసింది. అక్టోబర్ 16 నుంచి ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలులోకి వస్తుంది. కొత్త పాలసీలో భాగంగా మద్యం షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకూ తెరిచి ఉండనున్నాయి. తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు.

**లక్కీ డ్రా లాటరీతో మద్యం షాపులు కేటాయించిన ప్రభుత్వం**

ఏపీలో మద్యం షాపుల కేటాయింపు సోమవారం జరిగింది. 3,396 షాపులకుగానూ 89,882 అప్లికేషన్లు రాగా, కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారులు లాటరీ తీసి మద్యం షాపుల విజేతల్ని అక్టోబర్ 14న ప్రకటించారు. మద్యం షాపులు దక్కించుకున్న వారికి బెదిరింపులతో పాటు కొన్నిచోట్ల మద్యం షాపుల విజేతలు కిడ్నాప్ అయ్యారని ప్రచారం జరిగింది. ఏపీ ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా నిర్వహించిన మద్యం షాపుల కేటాయింపుపై జోక్యం చేసుకుంటే ఊరుకునేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మద్యం షాపులను స్వేచ్ఛగా, ఎలాంటి భయాలు లేకుండా నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**ప్రభుత్వానికి రూ.1,797 కోట్లు ఆదాయం**

రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ మొత్తాన్ని లిక్కర్ షాపుల కోసం దరఖాస్తుదారులు చెల్లించారు. లాటరీలో లక్కీ డ్రా తీసిన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా లిక్కర్ షాపుల విజేతల్ని ప్రకటించారు. లైసెన్స్ ఫీజు చెల్లించిన వారికి ప్రొవిజనల్ లైసెన్సులు సైతం అందజేశారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది. తాజాగా జరిగిన లిక్కర్ షాపుల దరఖాస్తు ప్రక్రియతో రూ.1797.64 కోట్లు ఏపీ ప్రభుత్వ ఖజానాకు చేరాయి.

తెలంగాణ, మహారాష్ట్ర, యూపీ, ఢిల్లీ వాసులకు ఏపీ లిక్కర్ షాపులు

ఏపీలో జరిగిన లిక్కర్ షాపుల కేటాయింపులో రాష్ట్రానికి చెందిన వారితో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, యూపీ రాష్ట్రాల నుంచి పలువురు టెండర్లు వేసి రాష్ట్రంలో లిక్కర్ షాపులను సొంతం చేసుకున్నారు. లైసెన్స్ ఫీజులు చెల్లించి ప్రొవిజనల్ లైసెన్స్ తీసుకున్న వారు మంగళవారం (అక్టోబర్ 15న సాయంత్రం) డిపోలో స్టాక్ తీసుకుంటున్నారు. బుధవారం (అక్టోబర్ 16) నుంచే ఏపీలో కొత్త లిక్కర్ పాలసీ అమలు చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లోని మై హోం భుజాలోని ఓ అపార్ట్ మెంట్లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త కొండపల్లి గణేష్ వినాయకచవితి సమయంలో గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. ఏపీలో లిక్కర్ షాపుల్లో ఆయన 4 వరకు దక్కించుకున్నారని ప్రచారం జరుగుతోంది.

**ఏపీలో మందుబాబులకు బిగ్ షాక్.. ప్రభుత్వం సంచలన నిర్ణయం**

ఏపీలో మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. మద్యం పై 2 శాతం సెస్ విధిస్తూ జీవో జారీ చేసింది. డ్రగ్ రిహాబిలిటేషన్ సెస్ కింద దీన్ని వసూలు చేస్తుండగా, రూ.100 కోట్ల వరకు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. నిన్న(సోమవారం) మద్యం షాపులను లాటరీ ద్వారా కేటాయించగా, రేపటి నుంచి కొత్త మద్యం పాలసీ అమల్లోకి రానుంది.

## మంత్రి కొండా సురేఖ ఫొటోలు ఎడిట్ చేసి పోస్టు చేసిన ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్-నవభూమి:** మంత్రి కొండా సురేఖ ఫొటోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఇద్దరిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. నిందితులు నిజామాబాద్‌కు చెందిన మాజీ సర్పంచి దేవన్న, జగిత్యాలకు చెందిన వ్యాపారవేత్త మహేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రిగా కొండా సురేఖ మెదక్ జిల్లాకు వెళ్లారు. భాజపా ఎంపీ రఘునందన్‌రావు చేనేత సమస్యలు వివరించి.. గౌరవంగా చేనేత మాలను ఆమె మెడలో వేశారు. ఈ ఘటనపై కొందరు సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టారు. సామాజిక మాధ్యమాల్లో తనను ట్రోలింగ్ చేయడంతో మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస నేతలే ఇదంతా చేస్తున్నారని ఆరోపించారు.

## మంత్రి వర్గ విస్తరణం?

**(1వపేజీ తరువాయి)** మధ్యలో సీఎం, డిప్యూటీ సీఎం చాలా సార్లు హస్తినకు వెళ్లినప్పటికీ కేబినెట్ విస్తరణ కొలిక్కి రాలేదు. అయితే.. ఇప్పుడు ఎట్టకేలకు ఎన్నికలు ముగిసి రిజల్ట్ కూడా వచ్చేయడంతో మరోసారి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారని వినిపిస్తోంది. ఈ నెల 17వ తేదీన ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి రావాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆహ్వానం అందింది. వీరితోపాటే వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ కూడా సీడబ్ల్యూసీ మెంబర్లుగా ఉన్నారు. అయితే.. వారు కూడా సమావేశానికి హాజరయ్యే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తున్నాయి. పనిలోపనిగా ఆ మరుసటి రోజే అధిష్టానం పెద్దలతో మంత్రివర్గ విస్తరణపై చర్చించేందుకు సమాయత్తం అవుతున్నారని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నెలాఖరులోపు విస్తరణ అంశం పూర్తిచేయాలని లక్ష్యంతో ఏఐసీసీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చాలా సందర్భాల్లో ఈ అంశంపై హైకమాండ్ చర్చించినప్పటికీ ఏకాభిప్రాయం కుదరక పోవడంతోనే జాప్యం జరుగుతూ వస్తోంది. అందుకే.. ఈసారి ఎలా అయినా ఫైనల్ చేసుకొని రావాలనే ముఖ్యమంత్రి రేవంత్ పట్టుదలతో ఉన్నారని సమాచారం. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఈనెల 17న సాయంత్రం లేదా, 18న ఉదయం ఢిల్లీ వెళ్లే అవకాశాలు ఉన్నట్లుగా పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే.. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి, ఆదిలాబాద్ నుంచి ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. అలాగే.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించారు. దాంతో ఆయనకు కూడా బెర్త్ పక్కా అని స్పష్టం అవుతోంది. మరోవైపు.. వాకిటి శ్రీహరి పేరు కూడా ప్రధానంగా వినిపిస్తోంది.

## కేటీఆర్‌కు షాక్!

**(1వపేజీ తరువాయి)** మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుంటే కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శిం చారు. మహిళలపై, మహిళా మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో పాలనకు సంబంధించి రాహుల్ గాంధీ ప్రస్తావన తేవడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనం అన్నారు. మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మూసీ నది ప్రక్షాళన కోసం ఇంకా డీపీఆర్ కూడా సిద్ధం కాలేదని.. అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి.. మహారాష్ట్ర ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తున్నారని ఆరోపించారు.

## ఏపీకి వెళ్లాల్సిందే

సదరు ఐఏఎస్‌ల దరఖాస్తులను తిరస్కరించిం ది. డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలనే పాటించాలని పేర్కొంది. దీంతో ఐఏఎస్‌లకు ఊరట లభించలేదు. ఏం జరుగుతుంది? ఈ నెల 16న ఏపీకి చెందిన వారు తెలంగాణ నుంచి, తెలంగాణకు చెందిన వారు ఏపీ నుంచి రిలీవ్ కావాలని వారం కిందటే డీవోపీటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో సమయం మించిపోయింది. పైగా ప్రభుత్వాల నుంచి కూడా పెద్దగా స్పందన రాలేదు. ఏపీ ప్రభుత్వం అక్కడి నుంచి తెలంగాణకు వచ్చే ఐఏఎస్‌లను నిలుపుదల చేస్తామని అభయం ఇచ్చినా.. ఎక్కడా వర్కవుట్ అయ్యే పరిస్థితి లేదు. ఇక, తెలంగాణ సర్కారు అసలు ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు. ఐపీఎస్‌లు అయితే.. బదిలీకే మొగ్గ చూపుతున్నారు. వారు మానసికంగా సిద్ధమయ్యారు. దీంతో ఆయా ఐఏఎస్,ఐపీఎస్‌లు ఈ నెల 16న రిలీవ్ కాక తప్పని పరిస్థితి ఏర్పడింది.


**2 అంతస్థుల భవంతి అమ్మకం**


హైదరాబాద్ మన్సూరాబాద్‌లో రెండు అంతస్థుల భవనం అమ్మకానికి కలదు. ప్రస్తుతం 30వేల రూపాయల అద్దె ప్రతినెలా వస్తుంది. వాస్తుప్రకారం నిర్మాణం. ఈస్ట్ ఫేస్. ఆసక్తి ఉన్న వారు దిగువ సెల్ నెంబర్‌లో సంప్రదించండి.9246213493

**భూమి అమ్మకం**

షాద్‌నగర్ సమీపంలో 110 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. క్లియర్ టైటిల్. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి

9 2 4 6 2 1 3 4 9 3

# 31 ప్రిడేటర్ డ్రోన్ల ఖరీదుకు అమెరికాతో డీల్



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికాకు చెందిన ప్రిడేటర్ డ్రోన్లను భారత్ కొనుగోలు చేయనున్నది. సుమారు 31 ఎంక్యూ-9బీ ప్రిడేటర్ డ్రోన్లను ఖరీదు చేసేందుకు డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. దీంతో భారత సైనిక సత్తా మరింత బలోపేతం కానున్నది. అయితే ఆ డ్రోన్లలో భారత నౌకాదళానికి 15 డ్రోన్లు దక్కనున్నట్లు తెలుస్తోంది. వాటిని సీ గార్డియన్ వేరియంట్‌గా వాడనున్నారు. ఇక ఆర్మీ, వైమానిక దళానికి ఎనిమిదేసి డ్రోన్లను ఇవ్వనున్నారు. స్కై గార్డియన్ ప్రిడేటర్ డ్రోన్ల రూపంలో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ వాడనున్నది. డ్రోన్ల ఖరీదు విలువ మొత్తం సుమారు 3.5 బిలియన్ల డాలర్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అమెరికా ఉత్పత్తిదారుడు జనరల్ ఆటోమిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్, విదేశీ మిలిటరీ సేల్స్ శాఖ మధ్య కాంట్రాక్టు కుదిరింది. ఈ ఖరీదుకు గత నెలలోనే క్యాబినెట్ కమిటీ నుంచి క్లియరెన్స్ దక్కింది.




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
బుధవారం
16, అక్టోబర్, 2024

## మహారాష్ట్ర, జార్కండ్ ఎన్నికల పరిశీలకులు.. తెలంగాణ మంత్రులకు చోటు



**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్ర జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం మరికాసేపట్లో ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్కండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.

## రైల్వే ట్రాక్‌పై హైటెన్షన్ విద్యుత్ వైర్లు.. తప్పిన ఘోర రైలు ప్రమాదం




**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరాఖండ్‌లోని ఉధమ్‌సింగ్ నగర్ జిల్లాలో ఓ రైలుకు పెను ప్రమాదం తప్పింది ఖతిమా రైల్వే స్టేషన్‌కు సమీపంలో రైల్వే ట్రాక్‌పై హైటెన్షన్ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. మంగళవారం తెల్లవారుజామున డెహ్రాడూన్ - తనక్‌పూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ .. ఆ మార్గంలో ప్రయాణించింది. అయితే ట్రాక్‌పై 15 మీటర్ల పొడవైన హైటెన్షన్ విద్యుత్ వైర్లు పడి ఉండటాన్ని గుర్తించి లోకో పైలట్ వెంటనే రైలును ఆపేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఘటన సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకొని ట్రాక్‌పై ఉన్న వైర్లను తొలగించారు. అనంతరం రైలు అక్కడి నుంచి గమ్యస్థానానికి బయల్దేరి వెళ్లింది. ఈ ఘటనపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ దర్యాప్తు చేపట్టింది. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ట్రాక్‌పై పడ్డాయా..? లేక.. ఎవరైనా రైలు ప్రమాదానికి కుట్ర పన్నారా..? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. కాగా, దేశంలో రైలు ప్రమాదాలకు దారి తీసేలా కుట్రపూరిత ప్రయత్నాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రైళ్లను పట్టాలు తప్పించేందుకు దుండగులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్‌లపై గ్యాస్ సిలిండర్లు, ఇనుప పట్టీలు ఉంచుతూ రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు ఇప్పటికే అనేకం వెలుగు చూశాయి. ఆయా ఘటనల్లో రైలు ట్రాక్‌లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించారు. వీటిలో ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్‌లు, సిమెంట్ దిమ్మెలు ఉన్నాయి.

## మనదేశ డేటా మనవద్దే ఉండాలి: ఆకాశ్ అంబానీ



**న్యూఢిల్లీ-నవభూమి:** స్వదేశీ కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని రిలయన్స్ జియో ఇన్‌ఫోకామ్ ఛైర్మెన్ ఆకాశ్ అంబానీపిలుపు నిచ్చారు. ఢిల్లీలోని భారత మండ పంలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ఆయన మాట్లాడారు. స్వదేశీ ఏఐ సామర్థ్యం, అప్లికేషన్స్ పెంచేంద ుకు.. స్వదేశీ డేటా సెంటర్లను కూడా అభివృద్ధి చేయాలన్నారు. ఇక భారత్‌కు చెందిన డేటాను భారత్‌లోనే ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు. దీని కోసం డేటా సెంటర్ పాలసీని ప్రభుత్వం తీసుకురావాలని ఆయన కోరారు. మానవ మెదడు సృష్టించిన విప్లవాత్మకమైన సాధనం ఏఐ అని, మన జీవితాన్ని, సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను ఆ టూల్ మార్చేస్తుందన్నారు. 2047 నాటి వరకు వికసిత్ భారత్ సృష్టించాలన్న కలను సాకరం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నట్లు చెప్పారు.

## హిమాచల్ ప్రదేశ్‌ను వణికించిన స్వల్ప భూకంపం



**హిమాచల్ ప్రదేశ్-నవభూమి:** హిమాచల్ ప్రదేశ్ ను స్వల్ప భూకంపం వణికించింది. మంగళవారం మధ్యాహ్నం మండిజిల్లాలో భూమి కంపించింది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. మంగళవారం మధ్యాహ్నం ఈ భూకంపం సంభవించినట్లు తెలిపింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు వెల్లడించింది.

కులు మండి మధ్య కొండ ప్రాంతంలో.. భూమికి 5 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. అయితే, స్వల్ప స్థాయిలోనే భూ ప్రకంపనలు ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం వంటివి సంభవించలేదు. మరోవైపు భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# ఫ్లై ఓవర్లపై వరుసగా కార్లు పార్కింగ్... ఎందుకో తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** సాధారణంగా వాహనదారులు పక్కనే ఉన్న షాప్ లో ఉన్న చిన్నపని చూసుకుని వచ్చేద్దామని.. రోడ్లపక్కనే వాహనాలు పార్క్ చేస్తుంటారు. ఈలోపు ట్రాఫిక్ పోలీసులు చూస్తే జరగాల్సింది జరుగుతుంది. అయితే... ఫ్లై ఓవర్లపైనే వరుసగా కార్లు పార్కిం చేసిన ఘటన చెన్నైలో తెరపైకి వచ్చింది. అందుకు కారణం... ప్రభుత్వం ప్రకటించిన బిగ్ అలర్ట్! అవును... చెన్నైలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో... గ˘ తా న ం బ˛ ˘ వా ల న ం దృష్టిలోపెట్టుకుని ప్రజలు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా... వెలచేరి పరిసర ప్రాంతాల నివాసితులు తమ కార్లను ఫ్లై ఓవర్లపై పార్క్ చేస్తున్నారు. దీంతో... ఫ్లై ఓవర్స్ అన్నీ కార్లతో నిండిపోతున్నాయి! అయితే... విషయం తెలియకో.. తెలిసినా రూల్స్ రూల్సే అనో కానీ... వరదలకు భయపడి ఫ్లై ఓవర్లపై పార్క్ చేసిన కార్లకు చలాన్ రాయడం మొదలుపెట్టారు ట్రాఫిక్ పోలీసులు! అయితే... ఆ చలాన్ లను లైట్ తీసుకుంటూ.. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణం ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని వాహనదారులు మాత్రం తగ్గడంలేదు! మరోపక్క వాతావరణ కేంద్రం సమాచారంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం స్పందించారు. మంగళవారం చెన్నై చుట్టుపక్కల జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇచ్చామని తెల్లిపారు. మిగిలిన జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు నిర్ణయాలు తీసుకుంటారని తెల్లిపారు. చెన్నైలో పడవలు సిద్ధంగా ఉంచామని అన్నారు. ఇదే సమయంలో లోతట్టు ప్రాంతల్లోని ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని.. చెన్నై వ్యాప్తంగా 300 లోతట్టు ప్రాంతాలను గుర్తించామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడెక్కడ నీరు నిలిచిందో.. అక్కడ అన్ని చోట్ల మోటార్లు సిద్ధం చేశామని అన్నారు.

**పలు ఆదేశాలు జారీచేసిన స్టాలిన్:** రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది ప్రాంతీయ వాతావరణ కేంద్రం. దీంతో అలర్ట్ అయిన సీఎం స్టాలిన్... జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా... 15న చెన్నై, కాంచీపురాం, చెంగల్పట్టు, తిరువళ్లూరు జిల్లాల్లో స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించాలని.. 15 నుంచి 18 వరకూ సాఫ్ట్ వేర్ కంపెనీలు తమ ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేసేలా ఆదేశించాలని తెలిపారు. ఇదే సమయంలో జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలను ప్రభావిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు! అత్యవసర వస్తులుల ధరలు పెరగకుండా ఆహార శాఖ చర్యలు తీసుకోవాలని.. ఆవిన్ సంస్థ ద్వారా అంతరాయం లేకుండా పాలు, పాల ఉత్పత్తుల వినియోగం కొనసాగించాలని సూచించారు. పునరావాస శిబిరాలను సిద్ధం చేయాలని.. ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

# ఫ్లై ఓవర్లపై వరుసగా కార్లు పార్కింగ్... ఎందుకో తెలుసా?



**అమెరికా: -నవభూమి:** సాధారణంగా వాహనదారులు పక్కనే ఉన్న షాప్ లో ఉన్న చిన్నపని చూసుకుని వచ్చేద్దామని.. రోడ్లపక్కనే వాహనాలు పార్క్ చేస్తుంటారు. ఈలోపు ట్రాఫిక్ పోలీసులు చూస్తే జరగాల్సింది జరుగుతుంది. అయితే... ఫ్లై ఓవర్లపైనే వరుసగా కార్లు పార్కిం చేసిన ఘటన చెన్నైలో తెరపైకి వచ్చింది. అందుకు కారణం... ప్రభుత్వం ప్రకటించిన బిగ్ అలర్ట్! అవును... చెన్నైలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో... గతానుభవాలను దృష్టిలోపెట్టుకుని ప్రజలు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా... వెలచేరి పరిసర ప్రాంతాల నివాసితులు తమ కార్లను ఫ్లై ఓవర్లపై పార్క్ చేస్తున్నారు. దీంతో... ఫ్లై ఓవర్స్ అన్నీ కార్లతో నిండిపోతున్నాయి! అయితే... విషయం తెలియకో.. తెలిసినా రూల్స్ రూల్సే అనో కానీ... వరదలకు భయపడి ఫ్లై ఓవర్లపై పార్క్ చేసిన కార్లకు చలాన్ రాయడం మొదలు పెట్టారు ట్రాఫిక్ పోలీసులు! అయితే... ఆ చలాన్ లను లైట్ తీసుకుంటూ.. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణం ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని వాహనదారులు మాత్రం తగ్గడంలేదు! మరోపక్క వాతావరణ కేంద్రం సమాచారంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం స్పందించారు. మంగళవారం చెన్నై చుట్టుపక్కల జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇచ్చామని తెల్లిపారు. మిగిలిన జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు నిర్ణయాలు తీసుకుంటారని తెల్లిపారు. చెన్నైలో పడవలు సిద్ధంగా ఉంచామని అన్నారు. ఇదే సమయంలో లోతట్టు ప్రాంతల్లోని ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామని.. చెన్నై వ్యాప్తంగా 300 లోతట్టు ప్రాంతాలను గుర్తించామని పేర్కొన్నారు. గతంలో ఎక్కడెక్కడ నీరు నిలిచిందో.. అక్కడ అన్ని చోట్లా మోటార్లు సిద్ధం చేశామని అన్నారు. పలు ఆదేశాలు జారీచేసిన స్టాలిన్: రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది ప్రాంతీయ వాతావరణ కేంద్రం. దీంతో అలర్ట్ అయిన సీఎం స్టాలిన్... జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా... 15న చెన్నై, కాంచీపురాం, చెంగల్పట్టు, తిరువళ్లూరు జిల్లాల్లో స్కూల్స్, కాలేజీలకు సెలవు ప్రకటించాలని.. 15 నుంచి 18 వరకూ సాఫ్ట్ వేర్ కంపెనీలు తమ ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేసేలా ఆదేశించాలని తెలిపారు. ఇదే సమయంలో జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలను ప్రభావిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు! అత్యవసర వస్తులుల ధరలు పెరగకుండా ఆహార శాఖ చర్యలు తీసుకోవాలని.. ఆవిన్ సంస్థ ద్వారా అంతరాయం లేకుండా పాలు, పాల ఉత్పత్తుల వినియోగం కొనసాగించాలని సూచించారు. పునరావాస శిబిరాలను సిద్ధం చేయాలని.. ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.

## లులు గ్రూప్ ఛైర్మన్ మంచి మనసు.. అప్పులోళ్లు గెంటేసిన మహిళను ఆదుకున్న బిలియనీర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియన్ బిలియనీర్ లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసఫ్ అలీ గొప్ప మనసు చాటుకున్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ మహిళకు ఆపన్నహస్తం అందించారు. అప్పు తీర్చడమే కాకుండా.. జీవితంలో స్థిరపడేందుకు లక్షల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. కేరళలోని నార్త్ పరవూర్‌కు చెందిన సంధ్య అనే మహిళ, ఆమె భర్త ఇంటి నిర్మాణం కోసం 2019లో ఓ ప్రైవేటు సంస్థలో రూ.4 లక్షల రుణం తీసుకున్నారు. అయితే, రెండేళ్ల తర్వాత పిల్లల్ని, ఆమెను వదిలేసి భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దాంతో కుటుంబ పోషణ, పిల్లల బాధ్యతకు తోడు ఆ అప్పు భారం మొత్తం కూడా ఆమెపైనే పడింది. ఇక బతుకుదెరువు కోసం ఆమె స్థానికంగా ఉన్న దుకాణంలో పనిచేస్తూ పిల్లల్ని కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. అయితే, చాలీచాలని జీతంతో సకాలంలో వాయిదా చెల్లించలేకపోయింది. దీంతో వడ్డీతో కలిపి మొత్తం అప్పు రూ.8 లక్షలకు పెరిగింది. ఆ మొత్తం చెల్లించాలని రుణం ఇచ్చిన సంస్థ సంధ్యపై ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు నాలుగుసార్లు వార్నింగ్ కూడా ఇచ్చింది. ఆ తర్వాత చట్టపరమైన చర్యలకు పూనుకుంది. ఆమె పనికి వెళ్లిన సమయంలో.. సదరు సంస్థ ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంది. ఆ విషయం తెలిసిన ఆమె.. తన సామాన్లు తీసుకుంటానని ఎంత అభ్యర్థించినా వారు మాత్రం కనికరించలేదు. దీంతో పిల్లలతో పాటు ఆమె కట్టుబట్టలతో రోడ్డుపై పడింది. ఈ విషయాన్ని పలు ప్రసార మాధ్యామాల ద్వారా తెలుసుకున్న యూసఫ్ అలీ.. తన సిబ్బందిని ఆమె వద్దకు పంపారు. ఇంటికి తీసుకున్న రుణం మొత్తం చెల్లించడమే కాకుండా, ఆమెకు అదనంగా రూ.10 లక్షలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమెకు తన ఇంటి తాళాలను అందించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, నెటిజన్లు ప్రతి ఒక్కరూ బిలియనీర్ చేసిన పనిని మెచ్చుకుంటున్నారు. కష్టకాలంలో తనను ఆదుకున్న యూసఫ్ అలీకి బాధితురాలు సంధ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉచిత హామీల కేసులో కీలక పరిణామం..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఎలా అయినా అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఎన్నికల ముంగిట పార్టీలు అమలు సాధ్యంకాని హామీలు గుప్పిస్తుంటాయి. ప్రత్యర్థి పార్టీతో పోటీపడుతూ మరీ హామీలు ఇస్తుంటాయి. అధికారంలోకి వచ్చాక వాటిని కొన్నింటిని అమలు చేసి.. మరికొన్నింటిని మరుగునపడేస్తాయి. నిధులు పెద్ద మొత్తంలో కావాల్సి వస్తుందన్న ఉద్దేశంతో ఇక వాటి ప్రస్తావన కూడా తీసుకురావు. మరోవైపు.. ఈ ఉచిత హామీలతో ప్రజలను మరింత సోమరులను చేస్తున్నారనే వాదన కూడా ఉంది. ఉచిత పథకాలు ప్రకటించడం వల్ల కుటుంబాల్లో సమస్యలు వస్తున్నాయన్న అభిప్రా యాలూ వినిపించాయి. జనాలను పనులు చేసుకోకుండా సోమరిపో తులను చేస్తున్నారంటూ ఎన్నో విమర్శలు ఉన్నాయి. ప్రజలు జీవించడానికి, పనిచేసుకునేందుకు ఉపాధి కల్పించాలంటూ కోరిన సందర్భాలూ ఉన్నాయి. ప్రజల నుంచి కూడా ఆ డిమాండ్‌ను చాలా సందర్భాల్లో విన్నాం. ఉచితాల ద్వారా ప్రజాధనం వృథా అవుతోందని కోర్టు మెట్లెక్కారు. అయితే.. పార్టీల హామీలపై ఇప్పటికే సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలను లంచాలుగా పరిగణిస్తూ ఆదేశాలివ్వాలన్న పిటిషన్ కూడా సుప్రీంకోర్టులో పడింది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత హామీలను లంచాలుగా పరిగణించాలని దాఖలైన పిల్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కేంద్రం, ఈసీఐకి నోటీసులు జారీచేసింది. ఇదే అంశం మీద గతంలో నమోదైన పెండింగ్ కేసులను సైతం జతపరిచింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా పటిష్ట చర్యలు తీసుకునే ఈసీఐకి ఆదేశాలివ్వాలని పిటిషన్‌దారులు సుప్రీంకోర్టును కోరారు. ఈ క్రమంలో విచారణ చేపట్టి నోటీసులు జారీ

## ప్రభుత్వ ఏర్పాటుకు ఎల్జీ ఆహ్వానం.. నేడు జమ్ము కశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్ము కశ్మీర్‌లో ఎన్‌సీ కాంగ్రెస్ కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా రేపు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లాను.. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆహ్వానించారు. ఈ విషయాన్ని ఒమర్ అబ్దుల్లా ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అక్టోబర్ 16న ప్రమాణ స్వీకారం చేయాల్సిందిగా ఆహ్వానిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ పంపిన లేఖను ట్వీట్‌కు జత చేశారు. కాగా, ఇటీవలే జరిగిన జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ మెజారిటీ సీట్లు దక్కించుకున్న విషయం తెలిసిందే. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగాను 42 స్థానాల్లో గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ నిలిచింది. ఇక ఇక్కడ ఎన్‌సీకి కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శాసన సభా పక్ష నేతగా ఒమర్ అబ్దుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరాయి. దీంతో 16న కొత్త ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణ స్వీకారానికి ఎల్జీ ఆహ్వానించారు. మరోవైపు జమ్ము కశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను ఎత్తివేస్తూ కేంద్రం సోమవారం గెజిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనిపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతకం చేశారు. అది వెంటనే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. కాగా, జమ్ముకశ్మీర్‌లో 2018లో బీజేపీ, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ కూటమి ప్రభుత్వం కుప్పకూలింది. దీంతో శాసన సభను రద్దు చేసి, ఆరు నెలలపాటు గవర్నర్ పాలన విధించారు. అది ముగియడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించింది. 2019లో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ ప్రధాని మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ సమయంలో అక్కడ జరిగిన పరిణామాల, భద్రతాపరమైన కారణాలవల్ల 2019 సార్వత్రిక ఎన్నికలతో పాటు అక్కడ పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం వెనకడుగు వేసింది. దీంతో 2019 అక్టోబర్ 31న రాష్ట్రపాతి పాలనను పొడిగిస్తూ కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అది ఇప్పటి వరకు కొనసాగుతున్నది. కాగా, 90 స్థానాలున్న జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీలో ఎన్‌సీ- కాంగ్రెస్ కూటమికి 54 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నది. బీజేపీ 29 స్థానాల్లో విజయం సాధించింది.

# అమెరికా ఎన్నికల్లో బిగ్ ట్విస్ట్..




**అమెరికా-నవభూమి:** రోజు రోజుకూ అమె రికా ఎన్నికల రేసు రసవత్తరంగా మారు తోంది. మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. ప్రస్తుతం ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ హోరాహోరీగా తలపడుతు న్నారు. ప్రచారంలో ఎవరికి వారుగా దూసుకెళు తున్నారు. అన్ని రాష్ట్రాలను చుట్టి వస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే కీలక డిబేట్ కూడా నిర్వహించారు. మరోవైపు.. ఎన్ఆర్ఐలతోనూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మినీ సమావేశాలు, చర్చలతో దూసుకెళ్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొలదీ ట్రెండింగ్ మారుతున్నట్లు తెలుస్తోంది. నిన్నామొన్నటి వరకు ప్రెసిడెంటుగా హారిస్ విజయం ఖాయమని ప్రచారం జరిగింది. పలు సర్వే సంస్థలు కూడా అదే తేల్చాయి. కమలాకే అవకాశాలు ఉన్నాయని నిర్ధారించాయి. అటు ప్రముఖ మీడియా సంస్థ డిబేట్‌లోనూ ట్రంప్‌పై కమలానే పైచేయి సాధించినట్లుగా వెల్లడించాయి. ఈ క్రమంలో హారిస్ గెలుపు సునాసయమనే అంతా భావించారు. సమయం గడుస్తున్న కొద్దీ ఫలితాలు మారుతున్నట్లు సర్వే సంస్థలు మరోసారి వెల్లడించాయి. తాజాగా.. సర్వే ప్రకారం ట్రంప్ పుంజుకున్నట్లుగా చెప్పాయి. పది రోజుల్లో పలు సర్వే సంస్థలు నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలో కమలా హారిస్ విజయావకాశాలు, ఆధిక్యం నాలుగు శాతం నుంచి రెండు శాతానికి తగ్గిపోయినట్లు ది గార్డియన్ తెలిపింది. అమెరికా ఎన్నికల్లో 19 రాష్ట్రాలు కీలకంగా మారనున్నాయి. అందులోనే ఏడు రాష్ట్రాలు మరింత కీలకం. వాటిని స్వింగ్ స్టేట్స్‌గా పిలుస్తుంటారు. ఈ ఏడు రాష్ట్రాలే దేశ అధ్యక్షుడు ఎవరనేది నిర్ణయించనున్నాయి. దీంతో ఇప్పుడు అక్కడ తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీల అభ్యర్థులు చెమటోడుస్తున్నారు. ముఖ్యంగా పెన్సిల్వేనియా రాష్ట్రంపై ఇరు పార్టీల అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. ఇక్కడ అత్యధిక ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు ఉండడమే ఇందుకు కారణం. అరిజోనా, జార్జియా, మిషిగాన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలను స్వింగ్ స్టేట్స్‌గా పిలుస్తారు. ఇక్కడ ఎవరు పైచేయి సాధిస్తే వారిదే గెలుపు అనేది మొదటి నుంచి ఉన్న సెంటిమెంట్. అయితే.. ఈ రాష్ట్రాల్లో మెజార్టీ రాష్ట్రాల్లో ట్రంప్ ముందంజలో ఉన్నట్లు సర్వేలు తెలిపాయి. దీంతో కమలా హారిస్ శిబిరం ఒక్కసారిగా ఆందోళనలో పడింది. కేవలం మూడు రాష్ట్రాల్లోనే హారిస్ ముందంజలో ఉన్నట్లుగా సర్వేలు చెబుతున్నాయి. మిగితా రాష్ట్రాల్లో ట్రంప్‌నకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నట్లు తెలిపాయి. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతుండడం.. హిజ్బుల్లాపై ఇజ్రాయెల్ భీకర దాడులతో ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరిగింది. ఇమ్మిగ్రేషన్ సమస్యలు కూడా అధికం అయ్యాయి. ఈ పరిణామాలన్నీ కూడా డెమొక్రటిక్ పార్టీకి ఇప్పుడు గుదిబండలా మారాయి. యుద్ధాన్ని కట్టడి చేయకుండా.. ఇజ్రాయెల్‌ను మరింత ప్రోత్సహిస్తుండడంతో ఇప్పుడ ఆ ప్రభావం కాస్త అమెరికా ఎన్నికలపైనా చూపుతోంది. వీటినే ప్రధాన అస్త్రాలుగా చేసుకున్న ట్రంప్.. ప్రత్యర్థిపై విరుచుకుపడుతున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా ప్రజలు ట్రంప్ వైపు మొగ్గుతున్నట్లుగా తెలుస్తోంది.

## ఫైవ్ ఐస్ దేశాలతో సమాచారం పంచుకున్నాం: జస్టిన్ ట్రూడో



**వాషింగ్టన్-నవభూమి:** సిక్కు తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసుపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందించారు. ఆ కేసుకు సంబంధించిన సమాచారాన్ని ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశాలతో పంచుకున్నట్లు ఆయన చెప్పారు. అమెరికాకు ఆ హత్య సమాచారాన్ని అందించినట్లు వెల్లడించారు. కెనడా జాతీయుడు నిజ్జార్ హత్య కేసులో భారతీయ దౌత్యవేత్తల పాత్ర ఉన్నట్లు ట్రూడో ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన సమాచారాన్ని ఫైవ్ ఐస్ దేశాలకు చేరవేసినట్లు ఆయన చెప్పారు. సోమవారం ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించింది. ఇక కెనడాలో ఉన్న హై కమీషనర్లను కూడా వెనక్కి రప్పిస్తున్నట్లు భారత్ పేర్కొన్నది. ఈ నేపథ్యంలో కెనడా ప్రధాని ట్రూడో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. గత ఏడాది సమ్మర్ నుంచి నిజ్జార్ హత్య కేసులో ఫైవ్ ఐస్ దేశాలతో చర్చించామని, ముఖ్యంగా అమెరికాతో ఈ విషయాన్ని పంచుకున్నామని, భారత్ సాగిస్తున్న హత్యాకాండ గురించి సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకున్నట్లు ట్రూడో వెల్లడించారు. కూటమి దేశాలతో ఈ అంశంపై పనిచేయనున్నట్లు ఆయన చెప్పారు. కెనడా, భారత్ మధ్య ఏర్పడిన దౌత్యపరమైన సంక్షోభం గురించి ఇప్పటి వరకు అమెరికా ఎటువంటి సమాచారాన్ని వెల్లడించలేదు.



## ప్రపంచానికే చోదక శక్తి

భూగోళం సహా విశ్వవ్యాప్తంగా వెలుగులను ప్రసాదించే సూర్యుడు అందించే సౌరశక్తి విలువ అంచనాలకు అందనంత అతీతమైనది. సూర్యుడు ప్రపంచ జనాభాకు వెలుగుతోపాటు వ్యవసాయానికి ఊతమిస్తున్నాడు. సర్వజనాలకు ఆహారం, అనేక రూపాల్లో ఇంధనం అందిస్తూ జీవజాల మనుగడకు రక్షణగా నిలుస్తున్నాడు. అందుబాటులోఉన్న సౌరశక్తిని ఒడుపుగా వినియోగించుకుంటే అంతకంతకూ తరిగిపోతున్న సహజ వనరులకోసం మానవాళి అధైర్యపడాల్సిన పనే ఉండదు. సౌరశక్తిని సమర్థమంతంగా వినియోగించుకునే దిశగా ఇపుడిప్పుడే ప్రపంచ దేశాలు అడుగులు వేస్తుండటం శుభపరిణామం. సౌరశక్తిని ఒడిసిపట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రగతి దివిటీలను ప్రసరింపజేసే ప్రయత్నంలో భారతదేశం ముందు నిలుస్తుండటం గమనార్హం. మార్చి 11 నుంచి నాలుగు రోజులపాటు అంతర్జాతీయ సౌరశక్తి కూటమి (ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్- ఐఎస్ఏ) సమావేశాలు ప్రతిష్ఠాత్మకంగా తొలిసారి దిల్లీ వేదికగా భారత్ ఆతిథ్యంలో నిర్వహిస్తుండటం విశేషం!భూగోళంపై మానవుని అభివృద్ధి అవసరాలకు వనరులన్నీ ఆవిరి అవుతున్నాయి. సమాజం ప్రగతిబాట పట్టడంలో నీరు, గాలి, అడవులు, చమురు నిల్వలు, కొండలు అన్నీ హరించుకుపోతున్నాయి. విద్యుచ్ఛక్తి అందుబాటులోకి వచ్చాక వనరులపై ఒత్తిడి మరింతగా పెరిగింది. జల విద్యుత్‌కోసం అధిక మొత్తంలో జల వనరులు, థర్మల్ విద్యుత్ కోసం బొగ్గు నిక్షేపాల వినియోగం మితిమీరుతోంది. ఈ వనరుల విచ్చలవిడి వినియోగంతో కాలుష్యం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి జనావళిని కాటేస్తోంది. ప్రమాదకరమైన అణువిద్యుత్ అందుబాటులోకి వచ్చింది. దానివల్ల విస్తరిస్తున్న రేడియో ధార్మికత కాలుష్యం ప్రపంచ దేశాలను భయపెడుతోంది. మరోపక్క వాహనాలు, శీతలీకరణ యంత్రాల వినియోగం పెచ్చరిల్లి విద్యుత్ వాడకం ఇంతలంతలవుతోంది. ఫలితంగా వెలువడుతున్న కర్బన ఉద్గారాలు వాతావరణ మార్పులకు దారితీస్తున్నాయి. ఈ సవాళ్లకు సరైన పరిష్కారమార్గం- సౌరశక్తి వినియోగం! ఈ సౌరశక్తిని సమర్థమంతంగా వినియోగించుకునేందుకు ఏర్పాటు అయిందే అంతర్జాతీయ సౌరశక్తి కూటమి (ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్- ఐఎస్ఏ). 2015లో వాతావరణ మార్పులపై జరిగిన పారిస్ ఒప్పందం తరవాత ఐఎస్ఏ కూటమి ఏర్పాటైంది. కూటమి ఆవిర్భావంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక చొరవ కనబరచారని చెప్పాలి. గతంలో మోదీ సౌరశక్తి సంపన్నంగా అందుబాటులోఉన్న దేశాలను 'సూర్యపుత్రులు'గా అభివర్ణించారు. ఐఎస్ఏ కూటమిలో ఇప్పటివరకు 121 దేశాలు సభ్యదేశాలుగా చేరాయి. సౌరశక్తిని సమస్త రంగాల్లో పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ప్రయోగాలను విస్తృతంగా చేయడం, ఈ విషయంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకొంటూ పరస్పరం సభ్యదేశాలు సహకరించుకోవాలనే ప్రధానలక్ష్యంతో ఈ కూటమి నడుస్తుంది. ఐఎస్ఏ కూటమి సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పాల్గొనేందుకు ప్రత్యేకంగా ఫ్రెంచ్ ప్రధాని ఇమాన్యుయెల్ మాక్రాన్ నాలుగురోజులపాటు భారత పర్యటనకు వచ్చారు. పరస్పర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా 2030 నాటికి సౌరశక్తి ఉత్పాదన రంగంలో లక్ష కోట్ల డాలర్ల పెట్టుబడులను సమీకరించాలనే బృహత్తర లక్ష్యంతో ఐఎస్ఏ కూటమి అడుగులు వేస్తోంది. భారత్‌లో జరుగుతున్న కూటమి సమావేశాల్లో ప్రపంచ దేశాలకు చెందిన ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు నాణ్యమైన సౌరశక్తి ఉత్పాదన అవకాశాలు, వ్యయ నియంత్రణ, కొత్త సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ లక్ష్యాలను సాధించడంలో అధిగమించాల్సిన సవాళ్లు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. భానుడి నుంచి వెలువడే సూర్యకిరణాల శక్తి అపారం. మొత్తం ప్రపంచం ఒక ఏడాదిలో వినియోగించే శక్తి వనరులతో పోల్చి చూస్తే సూర్యుడి నుంచి వెలువడే ఓ గంట సౌరశక్తితో సమానం. అందుబాటులో ఉన్న వనరులు, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో వినూత్న ఆవిష్కరణలను తీసుకురావడంలో భారత్ వెనకబడి ఉంది. సౌరశక్తి వినియోగంలో మాత్రం భారత్ మిగతా దేశాలకన్నా ఒక అడుగు ముందే ఉంటోంది. నరేంద్ర మోదీ ఎన్‌డీఏ పగ్గాలు చేపట్టాక సౌరశక్తి వినియోగంలో విప్లవాత్మకమైన పురోగతి కనిపిస్తోంది. సౌరశక్తిని ఒడిసిపట్టడం ద్వారా ఉత్పాదన, వినియోగంలో చైనా, అమెరికా, జపాన్ వంటి దేశాలతో మనదేశం పోటీ పడుతోంది. ప్రస్తుతం భారత్ సౌరశక్తి ఉత్పాదన సామర్థ్యం 12.4 గిగావాట్లు. ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధాశక్తుల కారణంగా గడచిన నాలుగేళ్లుగా ఏటేటా సౌరశక్తి ఉత్పాదన సామర్థ్యం రెట్టింపవుతోంది. 2022నాటికి వంద గిగావాట్ల ఉత్పాదన సాధించాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వివిధ రాష్ట్రాలూ సౌరశక్తి ఉత్పాదన, వినియోగంలో పోటీ పడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం సౌరవిద్యుత్ రంగంలో మరో 1000 మెగావాట్లు ఉత్పత్తి చేసే ప్రణాళిక అమలుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల్లో రూ.30వేలకోట్లతో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తోంది. ఈ మూడు జిల్లాల్లోనే నాలుగు వేల మెగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. వివిధ రాష్ట్రాల్లో రూఫ్‌టాప్ (పైకప్పు) విద్యుత్ ఉత్పత్తిపై ప్రజలు సైతం ఆసక్తి కనబరుస్తుండటంతో వారికి ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సౌరశక్తి వినియోగంలో పోటీ పడుతున్నాయి. వినూత్న ఆవిష్కరణలతో కొత్త దారులను పరుస్తున్నాయి. మారుమూల పల్లెలకు వెలుగులు ప్రసరింపజేయడం దగ్గరనుంచి రవాణా వాహనాలు, ఓడలు, విమానయానం వరకూ అన్నింటా సౌరశక్తి వాడకం విస్తృతం చేయడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపకరిస్తోంది. ఆస్ట్రేలియాలో సౌరశక్తితో నడిచే కార్లకు ఇప్పటికే చట్టబద్ధత కల్పించారు. స్విట్జర్లాండ్‌లో సౌరశక్తితో నడిచే విమానాన్ని అక్కడి శాస్త్రవేత్తలు రూపొందించారు. సౌరశక్తి వినియోగంపై ప్రచారం కోసం ఈ విమానం ఇప్పటికే ప్రపంచ దేశాలను చుట్టివచ్చింది. మన దేశంలోని కేరళలో నిరుడు ఆదిత్య పేరుతో సౌరశక్తితో నడిచే బోట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. తూర్పు, పశ్చిమ కనుమలు, మధ్య భారతం, ఈశాన్య ప్రాంత కొండలు కోనల్లోని వేలాది గ్రామాల్లో విద్యుచ్ఛక్తి అందుబాటులో లేకపోవడంతో వెనకబాటుతో అవి మగ్గిపోతున్నాయి. రమారమి 20 కోట్ల భారత జనాభాకు పూర్తిస్థాయిలో విద్యుత్ వనరులు అందుబాటులోకి రాకపోవడంవల్ల అన్నింటా వెనకబాటు ప్రస్ఫుటమవుతోంది. సౌరశక్తి వినియోగం విస్తృతం అవ్వడం ద్వారా ఈ ప్రాంతాల ప్రజల జీవన శైలిలో క్రమేణా విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి. సౌరశక్తితో పనిచేసే లాంతర్లు, వంట పొయ్యిలు, నీటి శుద్ధి యంత్రాలు, పంపుసెట్లు, వైద్యశాలల్లో శీతల యంత్రాలు, శస్త్ర చికిత్సకు వినియోగించే పనిముట్లు, వైద్య పరికరాలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చాయి.

# ఆహార భద్రత..పెను సవాళ్లు



16 అక్టోబర్ నాడు ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 1981 నుండి ప్రతీయేడు ఈ రోజున ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపుతారు. గాలి, నీరు తర్వాత మానవునికి అవసరమైన మూడవ అతి ముఖ్యమైనది ఆహారం. ప్రతీ ఒక్కరికీ వైవిధ్యమైన పోషకార లభ్యత, సరైన పోషణ, ఆర్థిక స్థోమత, ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రతీ దేశం మీద ఉంది. ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు తగినంత ఆహారాన్ని ఉత్పత్తి అవుతుంది. కానీ ఆకలి కేకలు మాత్రం ఆగడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. అనారోగ్యకరమైన తక్కువ ఖరీదైన ఆహారాలపై ఆధారపడుతున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నా వాతావరణ అననుకూలత, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానతలు, ఆహారాన్ని వృర్థం చేయడం అనేవి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 73.3 కోట్ల మంది ప్రజలు ఆకలిని ఎదుర్కొంటున్నారు. ఇది పేదల బలహీన వర్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. సరిపడా ఆహారం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఈ హక్కును మానవ హక్కుగా గుర్తించబడింది. ప్రపంచంలోని 28 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఇది పోషకాహార లోపానికి ప్రధాన కారణంగా ఉంది. ఈ సందర్భంగా వ్యవసాయ ఆహార ఉత్పత్తిలో పెరుగుదల, అందరికీ ఆహార భద్రతను కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఈ లోపం వలన మరణాలు లేకుండా చూడడం, ఆహార వ్యర్థాన్ని కనిష్ఠం చేయడం అనే లక్ష్యాలను చేరుకోడానికి ప్రతీదేశం పాటుపడాలి. ఈ దిశగా ప్రభుత్వేతర ప్రయత్నాలను కూడా ప్రోత్సహించాలి.

**మనదేశ పరిస్థితి:**

ప్రపంచ ఆహార భద్రత పోషకాహార స్థితి (సోఫి)2024 నివేదిక ప్రకారం మన దేశంలో 19.46 కోట్ల మంది పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. దేశంలో 55.6% అనగా 79 కోట్ల ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారానికి నోచుకోవడం లేదు. పోషకాహార లోపం ఉన్న వారి సంఖ్య 2004-06 కాలంలో 24 కోట్ల నుండి ప్రస్తుత సంఖ్యకు తగ్గడం శుభపరిణామం. 2022తో పోలిస్తే దాదాపు 3% పాయింట్లు మెరుగుపడింది. దేశ జనాభాలో 13% మంది దీర్ఘకాలిక పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. ఇది దీర్ఘకాలిక ఆహార అభద్రతను సూచిస్తుంది. 2024 ప్రపంచ ఆహార సూచిలో మొత్తం 127 దేశాలలో మనదేశం 105వ స్థానంలో ఉంది. దేశంలో జన్మించిన 27.4% మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. ఇది ఇది తల్లి పోషకాహార లోపాన్ని ప్రతిబింబిస్తుంది. ఊబకాయుల సంఖ్యను తీసుకుంటే ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 2.8%, పెద్దలలో 7.3%గా ఉంది. దేశంలో ఆహార భద్రత ఒక ప్రధాన ఆందోళనగా ఉంది. ఆహార అభద్రత అనేది ఒక వ్యక్తి యొక్క ఆహార అవసరాలు, ప్రాధాన్యతలను తీర్చగల తగినంత సురక్షితమైన పోషకమైన ఆహారాన్ని పొందకపోవడాన్ని సూచిస్తుంది. ప్రపంచ ఆహార భద్రతా సూచిక 2022 ప్రకారం ఆహార భద్రత పరంగా 113 ప్రధాన దేశాలలో మన దేశం 68వ స్థానంలో ఉండడం ఆందోళనకరమైన విషయమే. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న జనాభాలో పావు శాతం మంది అంటే 19 కోట్ల మంది మన దేశంలోనే ఉన్నారు. దాదాపు 43% మంది పిల్లలు దీర్ఘకాలికంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.




**మనదేశంలో సవాళ్లు:**

సరసమైన ఆరోగ్యకరమైన ఆహారాలు అందుబాటులో లేకపోవడం భారతదేశం అంతటా విస్తృతంగా ఉంది. దేశ జనాభాలో 60% పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దేశవ్యాప్తంగా ఆహార భద్రత స్థాయిలకు కీలకం. వాతావరణ అస్థిరత కారణంగా వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జనాభా పెరుగుదల వలన అందుబాటులో ఉన్న వ్యవసాయ భూములు తగ్గుదల లాంటి సవాళ్ళను ఎదుర్కుంటుంది. ప్రతి సంవత్సరం దాదాపు 100 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేస్తున్నా ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలలో ముఖ్యంగా పిల్లలకు పోషకాహారం అందుబాటులో లేదు.

**పరిష్కారాలు:**

వ్యవసాయరంగానికి మరింత నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. అందరికీ పోషకారం అందుబాటులో ఉండేటట్లు చూడాలి. సోయాబీన్స్, కాయధాన్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార ఉత్పత్తులను అందుబాటులో ఉంచడం ద్వారా ఈ లోపాన్ని తగ్గించవచ్చు. ఆహారం వ్యర్థం చేయడాన్ని తగ్గించడానికి ఒక చట్టం తేవాలి.


**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**


# భారతీయ పరిమళం విశ్వవ్యాప్తం



కొవిడ్ మహమ్మారి మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పింది. కరోనా నేర్పిన గుణపాఠం ప్రజల్లో చాలా మార్పులు తీసుకువచ్చింది. ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగింది. ప్రజలు సేంద్రియ ఉత్పత్తులను వాడేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. సేంద్రియ విధానంలో సాగైన పూలతో సహజసిద్ధంగా తయారయ్యే సుగంధ పరిమళాలకు కూడా గిరాకీ పెరగడంతో 'ది ఫెర్ఫ్యూమ్ సిటీ ఆఫ్ ఇండియా'గా పేరొందిన కనౌజ్ వెలుగొందుతున్నది.గతంలో కళ తప్పిన మన దేశంలోని అత్తరు పరిశ్రమ ప్రస్తుతం కళకళలాడుతున్నది. కొవిడ్ తర్వాత మారిన ప్రజల అలవాట్ల కారణంగా ఇప్పుడిప్పుడే ఆ పరిశ్రమ పుంజుకుంటున్నది. మహమ్మారి కారణంగా ఉపాధి కోల్పోయిన యువత ఈ పరిశ్రమకు ఊపిరులూదారు. తద్వారా శతాబ్దాల నాటి కళను బతికించడమే కాకుండా అనేకమంది ఉపాధికి మార్గం సుగమం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల సంస్కృతి అత్తరు పరిశ్రమకు పాకింది. తద్వారా బూండ్ ఫ్రాగ్రెన్సెస్, కస్తూర్, నాసో ప్రొఫ్యూ మి తదితర స్టార్టప్‌లు పురుడుపోసుకున్నాయి. ఈ స్టార్టప్‌లలో అత్యధికం మహిళా పారిశ్రామికవేత్తల ఆధ్వర్యంలో నడుస్తున్నవే.మన దేశంలో సుగంధ పరిమళాలు, రుచికి సంబంధించిన పరిశ్రమల ద్వారా ఏటా జరుగుతున్న వ్యాపారం సుమారు రూ.10 వేల కోట్లపైనే. అత్తరు, సువాసనలు, సుగంధ పరిమళాలల్లో వినియోగించే నూనెల వాటా ఇందులో సగంపైనే ఉంటుంది. ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌లో భారత్ వాటా సుమారు 10 శాతం. రానున్న ఐదేండ్లలో అత్తరు పరిశ్రమ మరింత వృద్ధిని సాధిస్తుందని మార్కెట్ రిసెర్చ్ సంస్థ టెక్నావియో అంచనా వేసింది. టెక్నావియో ప్రకారం.. ఏటా 15 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉన్నది.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కనౌజ్ నగరం సహజ సిద్ధమైన సుగంధ పరిమళాల పరిశ్రమకు ప్రసిద్ధి. శతాబ్దాల కిందటే కనౌజ్‌లోని వేల కుటుంబాలు అత్తరు తయారీలో నైపుణ్యం సాధించారు. డెగ్-భక్పా అనే ప్రాచీన పద్ధతిలో తయారుచేసే అత్తరుకు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్నది. మొఘలుల కాలంలో అత్తరు తయారీ ప్రారంభమైందని, అప్పటినుంచే కనౌ జ్ అత్తరు పరిశ్రమకు ప్రసిద్ధి గాంచిందని పలువురు నిపుణులు చెప్తుంటారు. అయితే కొంతమంది చరిత్రకారులు ఈ వాదనను ఖండిస్తున్నారు. మొఘలులు మన దేశానికి రాకముందు నుంచే అత్తరు పరిశ్రమ మన దేశంలో ఉన్నదని చరిత్రకారులు అంటున్నారు. సింధూ లోయలో జరిపిన తవ్వకాల్లో సుగంధ పరిమళాలకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించడం వారి వాదనకు బలం చేకూరుస్తున్నది.1980ల్లో తీసుకొచ్చిన సంస్కరణల ధాటికి దేశంలోని అత్తరు పరిశ్రమ కుదేలైంది. పశ్చిమ దేశాల నుంచి చౌకైన అత్తరు రాకతో చాలా పరిశ్రమలు మూతపడ్డా యి. 1990ల్లో కనౌజ్ పరిసర ప్రాంతాల్లో సుమారు 700 పరిశ్రమలుండేవి. 2000ల నాటికి ఆ సంఖ్య 150-200కు పడిపోయింది. చౌకైన సింథటిక్, ఆల్కహాల్ ఆధారిత సుగంధ పరిమళాల కారణంగా అక్కడి పరిశ్రమలు పోటీలో వెనుకబడ్డాయి. అతి ఖరీదైన శాండల్‌వుడ్ (చందనం) నూనెలను వినియోగించడం వల్ల స్వదేశీ అత్తరు ధరలు భారీగా ఉండేవి. అదే సమయం లో పశ్చిమదేశాల సుగంధ పరిమళాలు అతిచౌకగా లభించేవి. పోటీని తట్టుకునేందుకు స్వదేశీ పరిశ్రమలు కూడా ఆల్కహాల్‌ను వాడటం ప్రారంభించడంతో ఈ కళ అంతరించే దశకు చేరుకున్నది.కొవిడ్ కారణంగా కొత్తకొత్త రంగాల్లో అడుగుపెడుతున్న యువత.. దీనిపై కూడా దృష్టిసారించింది. దేశంలోని చేతివృత్తిదారులు, మారుతున్న వినియోగదారుల సంస్కృతికి మధ్య ఉన్న అంతరాన్ని కొత్త తరం పసిగట్టింది. వినియోగదారుల ఆలోచనలకు అనుగుణంగా అంతరించిపోయే దశలో ఉన్న ఆనాటి కళను నేటి యువత తెరపైకి తీసుకొచ్చింది. పలువురు పారిశ్రామికవేత్తలు స్టార్టప్‌ల ద్వారా అత్తరు పరిశ్రమ కు మళ్లీ పురుడుపోశారు. సేంద్రియ పద్ధతుల్లో పం డించిన పూలను వాడుతూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మట్టి, వాన కురిసేటప్పుడు వచ్చే వాసన తదితర ప్రత్యేక వెరైటీలతో విదేశాలకు ఎగుమతులు చేసే స్థాయికి ఎదిగారు. ఐరోపా, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, మధ్యప్రాచ్య దేశాల్లో వీటికి గిరాకీ ఎక్కువ. ఆల్కహాల్ లేకపోవడంతో అరబ్ దేశా ల్లో వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. మరోవైపు చుట్టుపక్కల ప్రాంతాల్లో పూలు సాగు చేసే రైతులు లాభాల బాటపట్టారు. శీతాకాలం, పెండ్లిళ్ల సీజన్, క్రిస్మస్, రంజాన్ తదితర పర్వదినాల సమయంలో వీటికి డిమాండ్ ఉంటున్నది. 6 ఎంఎల్ అత్తరును 20 డాలర్లకు విక్రయిస్తున్నారంటేనే వీటికున్న డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సుగంధ పరిమళాల పరిశ్రమకు కేంద్ర ప్రభు త్వం ప్రోత్సాహం అందించి వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉన్నది.

## మనం ఆధ్యాత్మిక మార్గంలోనే ఉన్నామా?



దైవంతో మానవుడు ఏర్పరచుకొనే సంబంధం పలు విధాలుగా ఉంటుంది. గుడికి వెళ్ళి దండం పెట్టుకోవడం, కోరికలు కోరడం, ముడుపులు కట్టడం... ఇది మనకు సర్వసామాన్యంగా కనిపించే పద్ధతి. ఫలానా మేలు జరిగితే... ఫలానా విధంగా ముడుపు చెల్లిస్తానని వాగ్దానం చెయ్యడం మరొక పద్ధతి. ఏదో ఒక పుస్తకాన్ని పారాయణ గ్రంథంగా పెట్టుకొని, రోజూ దాన్ని చదువుతూ ఉండడం ఇంకొక పద్ధతి. ఇక వైదిక మార్గంలో పెరిగినవారు ఉపాసనలు, దేవతార్చన పేరిట ఒక పద్ధతిలో దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు. మరి కొందరు "మేము ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాం" అంటారు. పూజల్లాంటివి ఏవీ చేయకపోయినా... కొన్ని వేదాంత సంబంధమైన, సాధనకి సంబంధించిన పుస్తకాలు చదువుతారు. మనం ఆలయాల్లో చూసే అర్చకులు తదితరులు అనేక పూజలు చేస్తూ ఉంటారు. అలాగే యజ్ఞ యాగాదుల్ని చేయించేవాళ్ళు ఉంటారు. 'వారందరూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నట్టేనా?' అనే ప్రశ్న ఒక్కొక్కసారి కలుగుతుంది. కాబట్టి 'ఆధ్యాత్మికం' ంటే ఏమిటనే విషయంలో స్పష్టత ఉండాలి. %'ఆధ్యాత్మం' అనే పదానికి 'ఆత్మను గురించి' అని అర్థం. 'ఆత్మ' అంటే 'నేను' అని అర్థం. 'నేను' అనేది అందరికీ తెలిసిన విషయమే కదా! అని మనం అనుకుంటాం. 'నేను' అంటే ఫలానా జాతికి, ఫలానా దేశానికి చెందిన వ్యక్తి... పురుషుడు, స్త్రీ, చదువుకున్నవాడు, చదువు లేనివాడు అనే భావన (ఐడెంటిటీ) మనకు ఉంటుంది. కానీ ఈ సందర్భంలో ఆధ్యాత్మికం అంటే తనను తాను పరిశీలించుకోవడం. 'ఈ సృష్టిలో నా స్థానం ఏమిటి?, ఇంద్రియాలకు అందని శక్తి ఏదైనా ఉంటే దానితో నాకు సంబంధం ఏమిటి?' అని ఆలోచించడం. తనలోనే ఉన్న కోరికలు, ద్వేషాలు, ఈర్ష్యలు మొదలైన వాటిని పరిశీలించుకోవడం. తన స్వభావాన్ని పరిశీలించుకోవడం. కేవలం పరిశీలించడమే కాదు... తనలో ఉన్న చెడు (నెగెటివ్) స్వభావాలను తగ్గించుకోవడానికి అభ్యాసం చేయడం. దీనినే 'ఒక వ్యక్తి తన మనసులోని మాలిన్యాన్ని తొలగించుకోవడం' అని వేదాంతులు సులువైన భాషలో చెబుతూ ఉంటారు. మనసులో ఉన్న కోరికలను, ద్వేషాలను తొలగించుకోవడం చాలా కష్టమైన విషయం. విద్వాంసులు, వేదాలు-శాస్త్రాలు చదివిన మహర్షులే బోల్తాపడిన కథలు మం చదివాం. భగవద్గీతలో చెప్పినదంతా మనసును నిగ్రహిచుకోవడం గురించే.. మన శరీరం మొత్తాన్ని ఒక రథంతో పోలిస్తే... మన ఇంద్రియాలు అయిదు గుర్రాల లాంటివి. మనసు కళ్ళెం లాంటిది. మనసుని కూడా నియంత్రించేది బుద్ధి. బుద్ధి అంటే.. ఏది మంచి, ఏది చెడు అని ఆలోచించే శక్తి. ఈ ఉపమానం (పోలిక) 'కఠోపనిషత్తు'లో కనిపిస్తుంది. అందమైన వస్తువు కనిపిస్తే... దాని వెంట పరిగెత్తమంటుంది కన్ను. ఒక సుఖ స్పర్శను అనుభవిస్తే... అదే కావాలని కోరుతుంది శరీరం. అలాగే మిగతా ఇంద్రియాలు కూడా. "మనం బలవంతంగా చేతులను, కాళ్ళను, నోటిని అదుపులో పెట్టగలం. క్రమక్రమంగా మనసు అదుపులోకి వస్తుంది" అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఒక ఫార్ములా చెప్పాడు. ఇదే పద్ధతిని పతంజలి యోగ సూత్రాల్లో, బుద్ధుని బోధల్లో, జైనమతంలో మనం చూడగలం.మనిషి ఏ పని చేస్తున్నా దాన్ని నిబద్ధతతో, న్యాయబద్ధంగా చేయడం వల్ల మనసులోని చెడు సంస్కారాలు తగ్గుతాయని కర్మయోగం చెబుతోంది. దానితోపాటు పైన చెప్పిన అభ్యాసాన్ని చేస్తూ ఉండాలి. భగవద్గీత, ఉపనిషత్తులు తదితరాలను సరైన గురువుల ద్వారా నేర్చుకోవాలి. మనసును శుభ్రంగా ఉంచుకోవడం, విషయాల గురించి తెలుసుకోవడం అనేవి ఇతర అంశాలు. ఈ రెండూ ఒక పక్షికి రెండు రెక్కలలాంటివని ఉపమానం చెప్పారు పెద్దలు. ఒక పక్షి ఎగిరి చెట్టు కొమ్మల మీద కూర్చోవాలంటే రెండు రెక్కలు ఎంత అవసరమో... ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తి మోక్షం అనే భవనాన్ని ఎక్కి కూర్చోవాలంటే ఈ రెండూ అవసరం. ఇలా ఆలోచించినప్పుడు... పూజలు, వ్రతాలు చేయడమే చాలా సులభమని మనం గ్రహించగలం. ఇవి శరీరంతో చేసే పనులు. పట్టుపంచలు కట్టుకని, పురోహితుడు 'మమ... అనుకోండి' అన్నప్పుడు 'మమ ' అనుకుంటే సరిపోతుంది. కానీ ఆధ్యాత్మికం అంటే మనసుతో చేయాల్సిన పని. మనసును ఎల్లప్పుడూ గమనిస్తూ... దానిలోని మాలిన్యాన్ని తొలగించుకోవడం చాలా కష్టమైన పని.పూజలు, వ్రతాలు, యాగాలను చేయడం లేదా చేయించడం లాంటి పనుల వల్ల మనలో అహంకారం పెరిగే అవకాశం ఉంది. 'నేను ఎంతో గొప్ప ధార్మికుణ్ణి' అనే భావన కలుగవచ్చు. అలాగే ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తికి కూడా... 'నేను పూజలు చేసే వ్యక్తికన్నా గొప్పవాణ్ణి' అనే అహంకారం కలిగే అవకాశం ఉంది. ఈ రెండిటి గురించి జాగ్రత్త పడాలంటే... రెండిటినీ ఆచరించడం మంచిదని పెద్దలు చెప్పారు. కేవలం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తి తన పిల్లలకు కూడా ఆదర్శప్రాయంగా ఉండలేడు. తన తండ్రి ఏదీ ఆచరించడం లేదని పిల్లలు కూడా అన్ని నియమాలను వదిలేసే అవకాశం ఉంది. అందుకే చేయాల్సిన పనులు చేస్తూనే ఉండాలని శ్రీకృష్ణుడు చెప్పాడు. "ఏ పనీ కర్తవ్య బుద్ధితో చేయాల్సిన అవసరం నాకు లేకపోయినా... ఇతరులకు ఆదర్శంగా ఉండడానికి చేస్తూనే ఉన్నాను" అన్నాడు. ఇది మనం గమనించాల్సిన విషయం. తను చేసే ఆధ్యాత్మిక సాధనకు దేవుణ్ణి సాక్షిగా పెట్టుకోవడం సాధకుడికి అవసరం. 'మనసును శుభ్రపరచుకోవడానికి... భక్తి అన్నిటికన్నా గొప్ప సాధనం అనేది' అన్ని సంప్రదాయాలు చెప్పే విషయం. దీనివల్ల సాధకుడు అహంకారంలో పడకుండా ఉండగలడు. అతని ప్రవర్తన కూడా ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉంటుంది. భక్తిలేని ఆధ్యాత్మిక సాధన చెడుదారిన పడవచ్చు. ఆచారాల్ని మాత్రమే పాటించడం ఆధ్యాత్మికత కాదు. కేవలం భక్తి కూడా అసంపూర్ణమే.





## ఇది మతిమరుపు కాదు మానసిక సమస్య

అడపాదడపా మతిమరుపు వేధించడం సహజమే! అలాగని ప్రతిదీ ఒకటికి పది సార్లు సరిచూసుకుంటున్నా, చేసిన పనే పదే పదే చేస్తున్నా, ఆ పరిస్థితిని 'అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్'గా భావించాలి. ఈ రుగ్మత దైనందిన జీవితాన్ని దెబ్బ తీస్తున్నా, ఇతరులకు ఇబ్బంది కలుగుతున్నా మానసిక వైద్యులను సంప్రతించాలి.చేసిన పనినే మళ్లీ మళ్లీ చేస్తూ ఉండడం (కంపల్షన్), అవసరం లేకపోయినా ఒక పని/వస్తువుకు విపరీతంగా ఆకర్షితులవడం(అబ్సెషన్)... ఇలా ఒసిడి రెండు రకాలుగా ఉంటుంది. కొందరిలో ఈ రెండు సమస్యలూ కలిసి ఉండవచ్చు. గోళ్లు కొరుక్కునే అలవాటు, ఇంటికి రాగానే చేతులు శుభ్రం చేసుకునే అలవాట్లను ఒసిడిగా భావించకూడదు. ఇలాంటివి అలవాట్లు మాత్రమే, వ్యసనాలు కాదు. అయితే కొందరు అర్థం లేని ఆందోళనలు, భయాలకు లోనవుతూ ఉంటారు. పిల్లలు బడి నుంచి సమయానికి ఇంటికి చేరుకోకపోతే, వాళ్లకేదో ప్రమాదం జరిగి ఉండొచ్చని ఊహించుకుని, ఎంతో హైరానా పడిపోతూ ఉంటారు. ఇంకొందరు ఏ వస్తువును తాకినా పదే పదే చేతులు కడుక్కోవడం, రోజులో 10 సార్లు స్నానం చేయడం లేదా బాత్రూమ్‌ను మాత్రమే పదే పదే శుభ్రం చేస్తూ ఉండడం లాంటివి చేస్తూ ఉంటారు. వీళ్ల అసహజ ప్రవర్తనను ఎదుటివాళ్లు తేలికగా గ్రహిస్తారు. కానీ దాని వల్ల ఆరోగ్యానికి, ఇతరులకు చెప్పుకోతగినంత నష్టం జరగదు కాబట్టి ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు.ఎక్కువశాతం ఒసిడి వ్యక్తులకు తమ ఆలోచనలు, అలవాట్లు అర్థం లేనివని తెలుసు. అయితే ఆ అలవాట్లు, ఆలోచనలను మానుకోలేరు. ఒకవేళ బలవంతంగా నియంత్రించుకున్నా ఆత్మన్యూనతకు లోనవుతూ ఉంటారు. శుభ్రత, ఒకే రకమైన వస్తువులను సేకరించడం,


## సిగలో ఫ్యాషన్ పువ్వు..











ముడిలో మల్లెలు ముడవడం, జడలో గులాబీలు తురమడం అందానికి పందిరేసే సంగతులే అయినా, ఈ రోజుల్లో పువ్వులు అవుటాఫ్ ఫ్యాషన్ అలమరాలో చేరిపోయాయి. అలా అని ఇంతి మనసు పూబంతుల మీద నుంచి సొంతం దూరమైపోయిందనీ చెప్పలేము. ఆ అందాన్ని ఎలాగోలా తన అలంకారంలో అమరిస్తే బాగుంటుందనే ఆలోచన సాగుతూనే ఉంటుంది. అందుకే, ఇటు ఫ్యాషన్ మెరిసేలా, అటు విరుల సొగసు విరిసేలా 'ఫ్లవర్ క్లా క్లిప్'లు మార్కెట్లోకి వస్తున్నాయి.

జుట్టు విరబోసుకోవడం ఇప్పుడు ప్యాషన్. కాలేజీకో, ఆఫీసుకో వెళ్లేప్పుడు మాత్రం గాలితో పాటు గోల చేసే జుట్టును గారాబంగా కట్టేయడానికి క్లా క్లిప్పులు లేదా క్లచ్‌లకు పనిచెబుతారు అమ్మాయిలు. దానిని దిగ్విజయంగా పూర్తి చేసి ఆడపిల్లల అభిమానాన్ని చూరగొన్నాయి కాబట్టే, వీటికి గర్ల్ సర్కిల్‌లో యమా క్రేజ్. మన్మథుడు సినిమాలో హీరోయిన్ క్లిప్పును తీసి ఫైలుకు పెట్టినట్టు, వీళ్లు కూడా వీలుని బట్టి వీటిని వాడేస్తుంటారు. అందుకే ఎన్నెన్నో వర్ణాలతో, ఇంకెన్నో అందాలతో ఇవి ముస్తాబయి వస్తున్నాయి. వీటికీ ఆడపిల్లలకూ ఉన్న అనుబంధాన్ని చూసి పువ్వుల సోకునూ రంగరించి ఆమెకు సింగారానికి సిద్ధం చేశారు డిజైనర్లు.

నచ్చిన పువ్వు..ఒకరికి గులాబీ పువ్వు ఇష్టం. మరొకరికి మల్లెలంటే ప్రాణం. ఇంకొకరు చామంతుల అందాన్ని ఆరాధిస్తారు. తులిప్, బ్లూ బెల్స్‌లాంటి ప్రత్యేకమైన పువ్వులు నచ్చేవారు కొందరుంటారు. ఇలా ఎవరి అభిరుచిని బట్టి వారు ఎంచుకునేలా అచ్చం నిజమైన పువ్వులను తలలో పెట్టుకున్నట్టు కనిపించేలా ఈ ఫ్లవర్ క్లా క్లిప్పులు రూపొందుతున్నాయి. రంగు రంగుల పూల అందాన్ని జడకు అద్దుతూనే ఫ్యాషన్ లుక్‌ని తీసుకురావడం వీటి ప్రత్యేకత.ప్లాస్టిక్‌తో చేసిన వాటితోపాటు, మెటల్ మీద ఎనామిల్ రంగులు వచ్చి, రాళ్లు, పూసలు పొదిగినవి కూడా ఈ తరహాలో తయారు అవుతున్నాయి. విరబోసిన జుట్టులో చిన్నపాయ తీసి పెట్టుకునేందుకు, బన్, హాఫ్ బన్ మోడళ్లకూ, ట్రెండీ హెయిర్ ట్కస్టైల్స్‌కు ఇవి చక్కగా నప్పుతాయి. సౌకర్యం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రోజువారీ వాడే వాటిలాగే వీటినీ పెట్టుకోవచ్చు. ఎంచక్కా పువ్వులు అలంకరించుకున్నట్టు అందంగానూ కనిపించొచ్చు. ప్రత్యేకంగా అలంకరించుకోకుం డానే స్పెషల్‌గా కనిపించాలంటే పూల క్లిప్పులు మంచి ఎంపికఏమంటారు?



## ఊహలకు అందని రూపాలు

టీ కప్పులు, మగ్‌లను అందమైన కళారూపాలుగా మార్చుతూ, ఫంక్షనల్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, మార్కెటింగ్ చేస్తూ, ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారింది శ్రీనియా చౌదరి. ఈ కళారూపం అంతగా సక్సెస్ కాదన్న వారి నోళ్లను మూయిస్తూ, ఛాలెంజ్‌గా తీసుకొని మరీ ఈ కళలో రాణిస్తోంది. ఢిల్లీలో సొంతంగా స్టూడియో ఏర్పాటు చేసుకోవడంతో పాటు తన కళారూపాలను వివిధ దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తోంది. ఎవరి ఊహకూ అందని కళారూపాలు శ్రీనియా చేతుల్లో రూపుదిద్దుకుంటాయి. పదేళ్లుగా సిరామిక్ మెటీరియల్‌తో మగ్‌లను తయారుచేస్తూ, వాటినే అందమైన కళాఖండాలుగా తీర్చిదిద్దుతోంది. యూరప్‌లోని లాట్వియాలో సిరామిక్స్ బియన్నాలే, మార్క్ రోత్కో మ్యూజియంలలోనూ తన కళారూపాలు స్థానాన్ని పొందాయంటే శ్రీనియా కృషి, పట్టుదల ఎంత బలమైనవో ఇట్టే తెలిసిపోతాయి.



**సాధనమున సమకూరిన కళ**

స్వతహాగా చిత్రకారిణి అయిన శ్రీనియా ఈ కళలో రాణించడానికి మట్టిపైనే చిత్రాలు వేసేది. ఆ తర్వాత మట్టితో కళారూపాలు తయారుచేసి వాటిపైనే చిత్రీకరించేది. తన ప్రతి చిత్రంలోనూ సమాజం గురించిన ఆలోచనలు ప్రతిబింబిస్తాయి. 'సెరామిక్స్‌తో రకరకాల కళాత్మక రూపాలను తయారుచేయడం అనేది శతాబ్దాలుగా ఉంది. కానీ, నేను ప్రత్యేకంగా ఎంచుకున్న మగ్గులతో డిజైన్లు, మగ్గులపై పెయింటింగ్.. ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది. దీనిని అనుసరించే నేను నా దైన సృజనను జోడించాను. అభ్యాసనకు మట్టితోనే కళారూపాలను తీర్చడంలో కొన్నాళ్లు నిమగ్నమయ్యాను. ఎంతోమందిని అవి ఆకట్టుకున్నాయి. వీటికున్న డిమాండ్‌ను బట్టి ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారాలనుకున్నాను.

**నెలల సమయం..**కోవిడ్ టైమ్‌లోనూ నా ఆలోచనా విధానాన్ని నలుగురితో పంచుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి వెబ్‌షాప్‌ను ప్రారంభించాను. కొన్ని వారాల పాటు వెబ్‌షాప్‌ను నిర్వహించాను. వ్యూవర్స్‌లో మంచి ఆసక్తి కనపడింది. కానీ, నిత్యసాధనతోనే ఈ కళలో రాణించగలరు. ఏ కాలమైనా సరే యంత్రంతో తయారుచేసిన వస్తువుకన్నా, పూర్తిగా చేతితో తయారుచేసిన వస్తువు ఖరీదు ఎక్కువ. అందుకే, సిరామిక్‌తో మగ్ తయారీ నుంచి వాటి రూపాల్లో మార్పులతో పాటు.. ఒక కళాఖండంగా తయారుచేయడానికి చాలా సమయం పడుతుంది. ముందుగా నేను అనుకున్న కళారూపం స్కెచ్ వేసుకుంటాను. అది సంతృప్తిగా అనిపించాక దానిని వాస్తవ రూపానికి తీసుకు రావడానికి నెలల సమయం పడుతుంది. ఒక్కో సమయంలో అయితే ఒక చిన్న పీస్‌ను మాత్రమే తయారు చేస్తుంటాను. ఒకదానితో మరోటి అస్సలు పోలికే ఉండదు. దేనికది ప్రత్యేకం. కానీ, అన్ని కళారూపాలకు మంచి డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ వేదిక ద్వారా నా కళారూపాలను నేనే మార్కెటింగ్ చేస్తుంటాను. విదేశీయులు కూడా ఈ ఫంక్షనల్ ఆర్ట్‌ను బాగా ఇష్టపడుతున్నారు. వ్యాపారిగా మారినప్పటికీ ప్రతీ కళారూపాన్ని నేనే స్వయంగా సృష్టిస్తాను. ఎవరి సాయమూ తీసుకోను. అచ్చులు పోయడం అనేది నా ఆలోచనకు పూర్తి విరుద్ధం. అందుకే ప్రతీ కళాఖండం విభిన్నంగా ఉంటుంది' అని వివరిస్తారు శ్రీనియా.



# వైఫల్యాన్ని గెలిచి... ప్రేరణగా నిలిచి...

పర్వతారోహకురాలు, పారాగ్లైడింగ్ పైలెట్, పర్యాటకురాలు, అన్వేషకురాలు... సురభీ ఛవ్డా గురించి ఇలాంటి విశేషాలు ఎన్నైనా చెప్పుకోవచ్చు. అనుకున్న లక్ష్యం నెరవేరకపోయినా...కొత్తదారుల్లో నడిచి విజయం సాధించారు.మోటివేషనల్ స్పీకర్‌గానూ తనదైన ముద్రవేస్తున్న సురభి తన గురించి ఏం చెబుతున్నారంటే...

"మాది గుజరాత్‌లోని జునాగఢ్. మా రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన గిర్నార్ పర్వతం ఉంది. దాన్ని చూస్తూ పెరిగిన నాకు పర్వతారోహణ మీద ఆసక్తి చిన్న వయసులోనే మొదలైంది. మా నాన్నతో అడవుల్లోకి, పర్వతాలపైకి వెళ్ళేదాన్ని. వాటి గురించి ఆయన ఎన్నో విషయాలు చెప్పేవారు. ప్రకృతి సౌందర్యంతో మమేకం ఎలా అవ్వాలో ఆయన నుంచే నేర్చుకున్నాను. మౌంట్ అబూలోని ఒక మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేరిన తరువాత... పర్వతారోహణ మీద నా ఆసక్తి మరింత పెరిగింది. బేసిక్ రాక్ క్లైంబింగ్ కోర్సు ద్వారా, పధ్నాలుగేళ్ళ వయసులో నా పర్వతారోహణ ప్రయాణం మొదలయింది. దానిలోని సాంకేతికమైన అంశాలన్నిటినీ అక్కడ తెలుసుకున్నాను. ఆ తరువాత అడ్వాన్స్ కోర్స్ చేశాను. రాక్ క్లైంబింగ్ ఇనస్ట్రక్టర్ హోదా సాధించాను.

దురదృష్టం వెంటాడింది... సాధారణ పర్వతాలకూ, మంచు పర్వతాలకూ అధిరోహణ విషయంలో చాలా వ్యత్యాసం ఉంటుంది. మంచులో మన ముందు ఏముందనేది తెలీ దు. ప్రతి అడుగు ఆచితూచి వెయ్యాలి. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రాణాపాయం తప్పదు. వాతావరణం కూడా కఠినంగా ఉంటుంది. వాటన్నిటినీ తట్టుకుంటూనే... హిమాలయాల్లోని అనేక శిఖరాగ్రాల్ని అధిరోహించాను. ఆ తరువాత నా జీవిత ధ్యేయమైన ఎవరెస్ట్ అధిరోహణకు 2014లో సిద్ధమయ్యాను. సవాలుతో కూడుకున్న ఆ ప్రయాణం కోసం ఎంతో కష్టపడ్డాను. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కానీ దురదృష్టం నన్ను వెంటాడింది. బాల్యం నుంచి నాకు ఉన్న ఒక సమస్యే దానికి కారణం. చిన్నప్పటి నుంచీ నా కళ్ళు బలహీనంగా ఉండేవి. దానివల్ల ఎవరెస్ట్ ఎక్కుతున్నప్పుడు... స్నో బ్లయిండ్‌నెసకు గురయ్యాను.దాంతో రెండు, మూడు రోజుల పాటు క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇది భావోద్వేగపరంగా నామీద ప్రభావం చూపించింది. శారీరకంగానూ బలహీనమైపోయాను. 7,400 మీటర్ల ఎత్తువరకూ చేరుకున్నాక... వెనక్కి తిరిగి పోవాలనే క్లిష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. అది నన్ను ఎంతో నిరాశకు గురిచేసింది. నా కలలన్నీ కుప్పకూలిపోయినట్టనిపించింది. దేనికోసమైతే అన్ని ప్రయత్నాలు చేశానో... అది నెరవేరలేదనే ఆవేదన వెంటాడింది. ఆ బాధ నుంచి బయటపడడానికి పారాగ్లైడింగ్ వైపు దృష్టి మళ్ళించాను. హిమాచల్‌ప్రదేశ్‌లోని బిర్‌కు వెళ్ళి శిక్షణ తీసుకున్నాను. 2017 నుంచి 'భారత పారాగ్లైడింగ్ సంఘం'లో సభ్యురాలుగా ఉన్నాను. దేశంలోని అనేక ప్రాంతాల్లో పారాగ్లైడింగ్ చెయ్యడమే కాదు... చాలామందికి శిక్షణ ఇస్తున్నాను. అగ్రశ్రేణి పారాగ్లైడర్స్‌లో ఒకరుగా గుర్తింపు పొందాను.

వివిధ ప్రదేశాల్లో పర్యటించడం అంటే నాకెంతో ఇష్టం. అలాగే ట్రెక్కింగ్ కోసం కొత్త కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ ఉంటాను. ఔత్సాహిక పర్వతారోహకుల కోసం టూర్స్ కూడా నిర్వహిస్తున్నాను. అయితే ఇంకా నాలో ఏదో వెలితి మాత్రం కొనసాగుతూ వచ్చింది. మనం జీవితంలో ఎన్నో లక్ష్యాలను నిర్దేశించుకుంటాం. వాటిని సాధించడానికి ఎంతో కష్టపడతాం. కానీ ప్రతిసారీ అనుకున్నది నెరవేరకపోవచ్చు. దానివల్ల తీవ్రమైన నైరాశ్యం కలుగుతుంది. ఈ సమస్యను నేనూ ఎదుర్కొన్నాను. వేరే యాక్టివిటీసలో నిమగ్నం కావడం ద్వారా దాని నుంచి బయటపడ్డాను. ఇలాంటి పరిస్థితులు ఎందరికో ఎదురవుతూ ఉంటాయి. వారికి ధైర్యం చెప్పి, జీవితాన్ని కొత్తగా ప్రారంభించేందుకు ప్రేరణ కలిగిస్తే బాగుంటుందని పించింది. అందుకే 'మోటివేషనల్ స్పీకర్'గా మారాను. ఇది నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. వివిధ సంస్థలు, పాఠశాలలు, స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్స్ నన్ను ఆహ్వానిస్తున్నాయి. పారాగ్లైడింగ్‌లో, మౌంటెనీరింగ్‌లో శిక్షణ, టూర్స్ నిర్వహణతో బిజీగా ఉన్నా... జీవితం పట్ల అస్పష్టత, ఆందోళన ఉన్నవారిలో స్ఫూర్తి నింపాలనే ఉత్సాహం ఎప్పుడూ ఉంటుంది.

## హ్యాపీ.. మానిక్యూర్!


క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.







## కిడ్నీలో రాళ్లకు హోమియో చికిత్స



మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి. మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయుయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

కారణాలు

అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోకపోవడం

మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్

జన్యుపరమైన ఇన్‌ఫెకనుఘ్ల

ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం

వంశపారంపర్యం

కొన్ని రకాల మందుల వాడకం

లక్షణాలుజి

పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి

నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం

మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)

మూత్రంలో మంట, చీము రావడం

జాగ్రత్తలుజి

నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

కిడ్నీలో ఆక్సెలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.

కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.

కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు

**నిర్ధారణ పరీక్షలు**

కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

**హోమియో చికిత్స**

హోమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. మ్యుయంగగాఅ బెరిబెరి వల్గరీస్, సరసపరిల్ల, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.

## హస్తకళాభరణం!

బంగారపు హంగులు లేవు. వెండికే సొంతమైన ధగధగల్లేవు. ముత్యాల మెరుపుల్లేవు. రత్నాల రాచ మర్యాదలూ లేవు. అయితేనేం, ఆ నగల వగలు చూడాల్సిందే. ధర తక్కువ. వైవిధ్యం ఎక్కువ. కళాత్మకతా అధికమే. ఏ చీర కట్టుకుంటే ఆ వన్నె హారం ధరించవచ్చు. అదే రంగు ఇయర్ రింగ్స్ సింగారించుకోవచ్చు. అంతేనా, ఎకోఫ్రెండ్లీ కూడా.



బంకమన్ను, గుడ్డ పేలికలు, పూసలు, దారాలు, సహజమైన రంగులు.. ఇవే ముడి సరుకు. హ్యాండ్ మేడ్ హారాలే కాదు.. జుంకాలు, ముక్కుపుడకలు, గాజులు కూడా లభిస్తాయి.

## అమ్మకాల ఒత్తిడి.. స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ మార్క్ సూచీలు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికి సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో అమ్మకాలతో ఒత్తిడికి గురయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 600 పాయింట్లకుపైగా నష్టపోయింది. సెన్సెక్స్ ఉదయం 82,101.86 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 82,300.44 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,635.57 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరి సెషన్‌లో స్వల్పంగా కోలుకున్నాయి.చివరకు 152.93 పాయింట్ల నష్టంతో 81,820.12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 70.60 పాయింట్లు తగ్గి.. 25,057.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,967 షేర్లు పెరగ్గా.. 1,808 షేర్లు క్షీణించాయి. నిఫ్టీలో ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ టాప్ గెయినర్లు నిలిచాయి. బజాజ్ ఆటో, విప్రో, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి. మెటల్ ఇండెక్స్ 1.5 శాతం, ఆటో దాదాపు ఒక శాతం, ఫార్మా 0.5 శాతం పతనమయ్యాయి. రియల్టీ ఇండెక్స్ 2శాతం, మీడియా ఇండెక్స్ 0.7 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం వృద్ధిని నమోదు చేశాయి.




## దీపావళి నాటికి తగ్గనున్న విమాన చార్జీలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత పండుగ సీజన్‌లో భారీగా పెరిగిన విమాన టికెట్ చార్జీలు దీపావళి నాటికి తగ్గే అవకాశాలున్నాయి. దివాళీ, ఛత్ పూజ నాటికి దేశవ్యాప్తంగా విమాన టికెట్ ధరలు గతేడాదితో పోలిస్తే 20-25 శాతం వరకు తగ్గనున్నాయని అంచనా ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో అంచనావేస్తున్నది. సామర్థ్యాన్ని పెంచుకోవడం, ఇటీవలకాలంలో చమురు ధరలు దిగిరావడంతో విమాన చార్జీలు తగ్గించడానికి పలు విమానయాన సంస్థలు కసరత్తు చేస్తున్నాయని తెలిపింది. బెంగళూరు-కోల్‌కతాల మధ్య విమాన చార్జీలు సరాసరిగా 38 శాతం వరకు తగ్గనుండగా, చెన్నై-కోల్‌కతాల మధ్య 36 శాతం, ముంబై-ఢిల్లీల మధ్య 34 శాతం, ఢిల్లీ-కోల్‌కతా, హైదరాబాద్-ఢిల్లీల మధ్య టికెట్ ధరలు 32 శాతం వరకు తగ్గనున్నాయి.

ఇంకా చదవల్సిన వార్తలు

**హెచ్‌సీఎల్ టెక్ లాభం 4,235 కోట్లు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 14: హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆశాజనక ఆర్థిక ఫలితాలను అందుకున్నది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.4,235 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,832 కోట్ల లాభంతో పోలిస్తే 10.51 శాతం వృద్ధిని కనబరిచింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.26,672 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం రూ.26,672 కోట్లకు ఎగబాకింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ విజయకుమార్ మాట్లాడుతూ..డాటా, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి టెక్నాలజీ సేవలకు డిమాండ్ అధికంగా ఉన్నదని, ఈ విభాగం నుంచి అధికంగా ఆర్డర్లు వస్తున్నాయన్నారు.

## బీవైడీకి దిగుమతులే దిక్కు.. రూటు మార్చిన చైనా ఈవీ కంపెనీ




**న్యూఢిల్లీ-నవభూమి:** చైనాకు చెందిన ఈవీ కంపెనీ బీవైడీ.. భారతీయ మార్కెట్‌లో పట్టు సాధించేందుకు రూటు మార్చింది. బిలియన్ డాలర్ల పెట్టుబడితో దేశీయంగా ఓ ఉత్పాదక కేంద్రాన్ని పెట్టాలనుకున్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం అనుమతిని నిరాకరించింది. దీంతో ఇక దిగుమతులపైనే ఆధారపడి ఇక్కడ వ్యాపారాన్ని విస్తరించాలని నిర్ణయించుకున్నది. కొత్త ఈవీ పాలసీ కింద మోదీ సర్కారు బీవైడీ ప్లాంట్‌కు నో చెప్పిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘా ఇంజినీరింగ్‌తో కలిసి ఈవీల తయారీ ఫ్యాక్టరీని తేవాలని బీవైడీ చూసిన సంగతి విదితమే. కానీ చైనాతో భారత్‌కున్న విభేదాలు, సరిహద్దు సమస్యల నడుమ లైన్ క్లియర్ అవ్వలేదు. కాగా, ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతున్న వాహనాలపై పెద్ద ఎత్తున దిగుమతి సుంకాలు పడుతున్నాయి. దీంతో విదేశీ కంపెనీల వాహనాల ధరలు దేశీయ మార్కెట్‌లో ఎక్కువైపోతున్నాయి. ఈ క్రమంలో భారత్‌లోనే ఈవీల తయారీకి బీవైడీ ముందుకొచ్చింది. ఇక్కడ ప్లాంట్ పెడితే అందులో తయారయ్యే వాహనాల ధరలు తగ్గుతాయని, మరింత పోటీనివ్వవచ్చని బీవైడీ భావించింది. కానీ పొరుగు దేశాలతో వాణిజ్యం విషయంలో కేంద్రం అనుసరిస్తున్న పాలసీతో కుదరలేదు.

## రూ.9కే 25వేల ప్రమాద బీమా.. ఫోన్‌పే దీపావళి ఇన్సూరెన్స్




**న్యూఢిల్లీ-నవభూమి:** దీపావళి సందర్భంగా ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ ఫోన్‌పే ఓ సరికొత్త ప్రమాద బీమాను పరిచయం చేసింది. బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్‌తో కలిసి కేవలం 9 రూపాయలకే రూ.25వేల వరకు ఇన్సూరెన్స్ సదుపాయాన్ని ప్రకటించింది. పటాకులు కాల్చేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఈ కవరేజీ లభిస్తుంది. అయితే ఈ బీమా సౌకర్యం 10 రోజులు మాత్రమే ఉంటుంది. అది ఈ నెల 25 నుంచి మొదలవుతుంది. ఒకవేళ 25 తర్వాత పాలసీని తీసుకున్నట్టైతే ఆ తేదీ నుంచే మిగతా రోజులకు వర్తిస్తుంది. గాయాలపాలైతే దవాఖాన ఖర్చులు వస్తాయి. దురదృష్టవశాత్తు చనిపోయినా బీమా సొమ్మును క్లెయిం చేసుకోవచ్చు. కుటుంబంలో నలుగురికి ఈ పాలసీ కవరేజీ ఉంటుంది. పాలసీదారుడు, వారి భాగస్వామి, ఇద్దరు సంతానానికి బీమా భద్రత ఉంటుంది. ఫోన్‌పే యాప్ ద్వారా ఈ బీమా పాలసీని తీసుకోవచ్చు.

తొలుత ఫోన్‌పే యాప్‌పై ఇన్సూరెన్స్ సెక్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత హోం పేజీ నుంచి ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్స్‌ను సెలెక్ట్ చేసుకోవాలి.

మీ ప్లాన్ వివరాలు కనిపిస్తాయి. అందులో రూ.9 ఫిక్స్‌డ్ ప్రీమియంకు రూ.25,000దాకా బీమా కవరేజీ, ఇతరత్రా ప్రయోజనాలుంటాయి.

పూర్తిగా పరిశీలించిన తర్వాత పాలసీదారు తమ వివరాలను ఇవ్వాలి. ఆపై 'ప్రొసీడ్ టు పే'పై క్లిక్‌చేసి ప్రక్రియను పూర్తి చేయవచ్చు.

# తారెత్తిస్తున్న ధరలు.. సామాన్యుడి జీవనం అస్తవ్యస్థం!



**న్యూఢిల్లీ-నవభూమి:** ధరలు తారెత్తిస్తున్నాయి. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి.

హోల్‌సేల్ రేట్లూ పైపైకే..

హోల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్ఎస్‌వో చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది.

**వడ్డీరేట్ల కోత ఆశలు గల్లంతే**

వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి.

**కూరగాయల దెబ్బ**

రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది. ఆగస్టులో 5.66 శాతమే. నిరుడు సెప్టెంబర్‌లోనూ 6.62 శాతంగానే ఉన్నది. కానీ ఈ దఫా భారీగా పెరిగిపోయింది. బహిరంగ మార్కెట్‌లో కిలో కూరగాయలు రకాన్నిబట్టి రూ.60 నుంచి 110 పలుకుతున్నాయి. టమాట రూ.100కు సమీపంలో కదలాడుతున్న సంగతి విదితమే. ఇక పప్పుధాన్యాల ధరలూ ఎక్కువగానే ఉన్నాయి. కిలో రూ.100-150 పెట్టి కొన్నాలి వస్తున్నది. వంటనూనెల రేట్లూ కిలోకు రూ.20-40 మేర పెరిగిపోయాయి.

## మహిళలకు శుభవార్త.. తగ్గుముఖం పట్టిన బంగారం ధం



**హైదరాబాద్- నవభూమి:** దసరా పండగ సందర్భంగా బంగారం, వెండి ధరలు పెరిగినట్లే పెరిగి మళ్లీ స్వల్పంగా తగ్గాయి. పండగ వేళ ఒక్కసారిగా రేట్లు పెరగడంతో మహిళలు పసిడి కొన్నాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డారు. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గడంతో దేశంలోనూ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇవాళ గోల్డ్ ధర తగ్గింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో మంగళవారం ఉదయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.71,140ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.77,610గా ఉంది. అలాగే వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం కేజీ వెండి ధర విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్‌లో రూ.1,02,900గా ఉంది. అలాగే పూణే, ముంబై, కోల్‌కతా, ఢిల్లీలలో రూ.96,900గా ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే నేటి ఉదయానికి 10 గ్రాముల బంగారం ధర రూ.10లు తగ్గింది. కిలో వెండి రూ.100మేర తగ్గింది.అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి రికార్డు ధరలు దిగివస్తున్నాయి. ఔన్సు స్పాట్ గోల్డ్ రేటు 2,648 డాలర్ల వద్ద కొనసాగుతోంది. సోమవారం రోజున దాదాపు 10 డాలర్లు మేర ఔన్సు బంగారం ధర పడిపోయింది. ఇవాళ ఉదయానికి మళ్లీ అదే రేటు వద్ద కొనసాగుతోంది. మరోవైపు స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 31.19 డాలర్లుగా ఉంది.

## ఫోన్‌పే నుండి బాణసంచా ప్రమాదాల నుండి రక్షణ కల్పించేలా కొత్త ఇన్సూరెన్స్ కవరేజ్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ-నవభూమి:** పండగ సీజన్ సందర్భంగా 10 రోజులకు కేవలం 9కే ఫోన్‌పే యూజర్లు ?25,000 వరకు ఇన్సూరెన్స్ సొమ్ము కలిగి ఉండే, కాంప్రహెన్సివ్ కవరేజ్ అందుకోవచ్చు.

రాబోయే దీపావళి పండగ సీజన్‌ను పురస్కరించుకుని, బాణసంచా సంబంధిత ప్రమాదాలనుండి సమగ్ర రక్షణ అందించి, సరసమైన ఇన్సూరెన్స్ కవరేజ్ అందించేలా కొత్త ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తున్నామని ఫోన్‌పే నేడు ప్రకటించింది. పండగ సీజన్ సందర్భంగా కేవలం ?9 సహా)కే అందుబాటులోకి వచ్చిన ఈ కవరేజ్ ప్లాన్ బాణసంచా సంబంధిత ప్రమాదాల నుండి రక్షణ కల్పించేలా ఫోన్‌పే యూజర్లకు 10 రోజుల చెల్లుబాటుతో ?25,000 వరకు కాంప్రహెన్సివ్ కవరేజీని అందిస్తుంది. ఈ ఆవిష్కరణతో, దేశవ్యాప్తంగా యూజర్లు తమకు ఆస్పత్రి ఖర్చులు, ప్రమాద చికిత్స ఖర్చులకు తగిన రక్షణ ఉందనే ధీమాతో పండుగను భద్రతతో, మనశ్శాంతితో జరుపుకోవచ్చు.

దేశం నలుమూలలా పండగ సీజన్ సందర్భంగా జరిగే బాణసంచా ప్రమాదాల వల్ల కలిగే గాయాలు లాంటి అవాంఛనీయ సంఘటనలు ఎలాంటి ఆర్థిక భారం ఎదురైనా దానిని ఎదుర్కునేలా ఫోన్‌పే ఈ ప్రొడక్ట్‌ను ప్రవేశపెట్టింది. ఈ అగ్ని ప్రమాద ఇన్సూరెన్స్ ప్లాన్ కేవలం 9 రూపాయల సరసమైన ధరకే 10 రోజుల కవరేజీని అందిస్తుంది. యాప్‌లో క్షణాల్లోనే కొనుగోలు చేయగల ఈ ప్లాన్ యూజర్, వారి జీవిత భాగస్వామి, ఇద్దరు వరకు పిల్లలు కలిపి నలుగురు కుటుంబ సభ్యుల వరకు కాంప్రహెన్సివ్ ఫ్యామిలీ కవరేజ్ అందిస్తుంది. అక్టోబర్ 25 తర్వాత యూజర్ దీనిని కొనుగోలు చేస్తే, కొనుగోలు చేసిన తేదీ నుండి పాలసీ కవర్ ప్రారంభమవుతుంది. పండుగ సీజన్‌ను పురస్కరించుకుని ప్రవేశపెట్టిన ఈ స్వల్ప కాలిక కవరేజ్ యూజర్లకు సరసమైన ధరకు సకాలంలో రక్షణ అందించేలా చూస్తుంది.ఈ సందర్భంగా ఫోన్‌పే ఇన్సూరెన్స్ బ్రోకింగ్ సర్వీసెస్ సంస్థ %జజూా% విశాల్ గుప్తా మాట్లాడుతూ, "పండగ సీజన్ సందర్భంగా ఫోన్‌పే ఫైర్ క్రాకర్ (బాణసంచా) ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ కవరేజ్ ఎలాంటి ప్రమాదాలు లేదా దాని వల్ల తలెత్తే ఆర్థిక భారం గురించి ఆందోళన చెందకుండా ప్రతికుటుంబం పండుగలను మనశ్శాంతితో జరుపుకోవడానికి వీలుగా వారికి అత్యావశ్యకమైన రక్షణ అందిస్తుంది. పండగ వేడుకలను హాయిగా ఆస్వాదించడానికి తగ్గట్టు ఇన్సూరెన్స్‌లను సరసమైన ధరకు, అందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నది మా లక్ష్యం." అని అన్నారు.ఫోన్‌పే యాప్‌లో ఇన్సూరెన్స్ కవర్‌ను యూజర్లు అందుకునేందుకు అనుసరించాల్సిన పద్ధతి ఇదిగో:1వ దశ: మొదటగా, ఫోన్‌పే యాప్‌లో ఇన్సూరెన్స్ విభాగానికి వెళ్లి, హోమ్ పేజీ నుండి ఫైర్ క్రాకర్ ఇన్సూరెన్స్‌ను ఎంచుకోండి.2వ దశ: మీ ప్లాన్ వివరాలను మీరు ఇప్పుడు చూడగలరు. ఇందులో 25,000 ఇన్సూరెన్స్‌కు సంబంధించినవి, 9 ఫిక్స్ డ్ ప్రీమియంతో పాటు ఇతర ప్రయోజనాలు ఉంటాయి.

3వ దశ: ఆ తర్వాత, మీరు ఇన్సూరెన్స్ సంస్థ సమాచారం, ప్లాన్ ప్రయోజనాల సమగ్ర విభజనను పొందగలరు.

4వ దశ: చివరగా, పాలసీదారు వివరాలను నింపి, ప్రాసెస్ పూర్తి చేసేందుకు »%Proceed to Pay చేసేందుకు ముందుకెళ్లు'ను నొక్కండి.ది ఫైర్ క్రాకర్ ఇన్సూరెన్స్ " అనేది పూర్తిగా అర్థం చేసుకోవడానికి, అవగాహన తెచ్చుకోవడానికి ఉపయోగించే ఒక వివరణాత్మక పేరు.

## ఎయిర్‌టెల్, జియోకు బీఎస్ఎన్ఎల్ సవాల్.. రూ.6కే అపరిమిత కాలింగ్, 2జీబీ డేటా



**న్యూఢిల్లీ-నవభూమి:** ముఖేష్ అంబానీ జియో, సునీల్ మిట్టల్‌కు చెందిన ఎయిర్ టెల్ సంస్థలకు %BSNL% పెద్ద సవాల్ చేస్తోంది. ఎందుకంటే అతి తక్కువ ధరల్లో రిఛార్జ్ ప్లాన్ ధరలను ప్రకటించి అనేక మంది యూజర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే రోజుకు రూ.6కే 2 జీబీ డేటా, అపరిమిత కాలింగ్ వంటి అనేక సౌకర్యాలను అందిస్తుంది. ఇందులో 2%GB% డేటా, అపరిమిత కాలింగ్ సౌకర్యం 105 రోజుల పాటు ప్రతిరోజూ అందుబాటులో ఉంటుంది. రోజుకు రూ.7లోపే ఖర్చు అవుతుంది. ఈ ప్లాన్ 105 రోజుల చెల్లుబాటుతో అందుబాటులోకి వచ్చింది. దీనిలో వినియోగదారులు ప్రతిరోజూ 2%+దీ% డేటాను పొందుతారు.మిగతావి మాత్రం..దీంతో పాటు 100 ఉచితు, అపరిమిత కాలింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ క్రమంలో మొత్తం 210 జీబీ డేటా అందుబాటులో ఉండగా, దీని ధర రూ. 666. దీనిని 'సిక్సర్ ప్లాన్' అని కూడా పిలుస్తారు. కంపెనీ దీనిని మొదటిసారిగా 2017లో తీసుకొచ్చింది. జియో, ఎయిర్‌టెల్‌తో పోలిస్తే ఈ ప్లాన్ చాలా తక్కువ ధరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మూడు నెలల కంటే ఎక్కువ కాలపరిమితితో అందుబాటులో ఉంది. ఇంత వాలిడిటీ ఉన్న జియో, ఎయిర్‌టెల్ ప్లాన్‌లు చాలా ఖరీదైనవిగా ఉండటం విశేషం.కొన్ని నెలల్లోనే..గత కొన్ని నెలల్లో లక్షల మంది వినియోగదారులు మారారు. ఖరీదైన రీఛార్జ్ ప్లాన్‌ల కారణంగా వినియోగదారులు ఇప్పుడు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ప్లాన్ మీకు 3.5 నెలల పాటు రీఛార్జ్ ఒత్తిడి నుంచి విముక్తిని ఇస్తుంది. దీంతో ఇకపై ప్రతి నెల రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ఒక్క ప్లాన్ మాత్రమే కాదు బీఎస్ఎన్ఎల్ ఇటీవల ప్రవేశపెట్టిన అనేక ప్లాన్లు కూడా జియో, ఎయిర్‌టెల్, వీఐలతో పోలిస్తే తక్కువ ధరల్లో ఉండటం విశేషం.

## హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ. 4,235 కోట్లు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో మూడో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ హెచ్‌సీఎల్ టెక్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25), సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో కంపెనీ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 10.51 శాతం వృద్ధితో రూ.4,235 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి సంస్థ లాభం రూ.3,832 కోట్లుగా నమోదైంది. కాగా, ఈ క్యూ2లో హెచ్‌సీఎల్ టెక్ రూ.28,862 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2023-24 క్యూ2లో నమోదైన రూ.26,672 కోట్ల రెవెన్యూతో పోలిస్తే 8.21 శాతం వృద్ధి కనబరిచింది. ఈ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)తో పోలిస్తే మాత్రం కంపెనీ నికర లాభం 0.5 శాతం తగ్గగా.. ఆదాయంలో కేవలం 3 శాతం వృద్ధి నమోదైంది. డేటా అండ్ ఏఐ, డిజిటల్ ఇంజనీరింగ్, శాప్ మైగ్రేషన్ అండ్ ఎఫిషియెన్సీ ఆధారిత ప్రోగామ్‌లు సహా కంపెనీ చేతిలో ఆర్డర్లు సమృద్ధిగా ఉన్నాయని హెచ్‌సీఎల్ టెక్ సీఈఓ, ఎండీ సీ విజయ్ కుమార్ అన్నారు. కాగా, ఈ సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ మంచి ఆదాయ వృద్ధిని నమోదు చేయడంతో పాటు లాభదాయకతనూ మెరుగుపరుచుకుందని కంపెనీ సీఎఫఓ శివ్ వాలియా అన్నారు.

**మరిన్ని ముఖ్యాంశాలు..**

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను హెచ్‌సీఎల్ టెక్ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.

పూర్తి ఆర్థిక సంవత్సరానికి స్థిర కరెన్సీ ఆధారిత ఆదాయం వార్షిక ప్రాతిపదికన 3.5-5 శాతం మేర వృద్ధి చెందవచ్చని, ఎబిటా మార్జిన్ 18-19 శాతంగా ఉండవచ్చని హెచ్‌సీఎల్ టెక్ అంచనా వేసింది.

గడిచిన త్రైమాసికంలో సంస్థ 221 కోట్ల డాలర్ల విలువైన కొత్త ఆర్డర్లను దక్కించుకుంది. అంతక్రితం త్రైమాసికంలో లభించిన 196 కోట్ల డాలర్ల డీల్స్‌తో పోలిస్తే విలువ మరింత పెరిగింది.

ఈ జూలై-సెప్టెంబరులో కంపెనీ 2,932 మంది ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకుంది. అయినప్పటికీ, గత మూడు నెలల్లో ఉద్యోగుల సంఖ్య నికరంగా 780 తగ్గి మొత్తం 2,18,621 కి పరిమితమైంది. అయితే, ఉద్యోగుల వలసల రేటు మాత్రం 12.9 శాతానికి తగ్గింది. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు 4,000 మంది ఫ్రెషర్స్‌ను చేర్చుకున్నట్లు తెలిపింది.బీఎసఈలో కంపెనీ షేరు 0.89 శాతం లాభం తో రూ.1,856 దగ్గర ముగిసింది.

## 'ఏఐ'పై అతిగా ఆధారపడొద్దు



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కృత్రిమ మేధ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) వంటి టెక్నాలజీలపై అతిగా ఆధారపడడం ఏ మాత్రం మంచిది కాదని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ స్పష్టం చేశారు. అదే జరిగితే వ్యవస్థీకృత నష్ట భయాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆర్‌బీఐ నిర్వహించిన ఒక సదస్సులో కీలకోపన్యాసం చేస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. వ్యాపార విస్తరణ, లాభాల విస్తరణ కోసం సరికొత్త టెక్నాలజీలను అవసరం మేరకు అందిపుచ్చుకోవాలే తప్ప పూర్తిగా వాటిపైనే ఆధారపడడం ఏ మాత్రం మంచిది కాదన్నారు. ఈ టెక్నాలజీలు అందించే కొద్దీ సంస్థలు మార్కెట్‌పై ఆధిపత్యం సంపాదించినా అది దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికే ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని దాస్ హెచ్చరించారు.

ఏఐ వంటి టెక్నాలజీల కారణంగా సైబర్ నేరాలు, డేటా చౌర్యం ముప్పు పొంచి ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, దుష్ప్రచారాలతో బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు ఆకస్మికంగా లిక్విడిటీ (నిధుల లభ్యత) సమస్య ఎదుర్కొనే ప్రమాదమూ ఉందన్నారు.

నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

7 హైదరాబాద్ బుధవారం 16 । అక్టోబర్ । 2024




## నవంబర్ 20న మహారాష్ట్ర, నవంబర్ 13, 20న జార్కండ్ పోలింగ్



**న్యూఢిల్లీ- నవభూమి:** మహారాష్ట్ర, జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడవు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది.

జార్కండ్‌లో రెండు విడతలు..జార్కండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది.

## అమెరికా నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు భారత్ డీల్



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇండియన్ ఆర్మీ నిఘా సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసే దిశగా అమెరికా, భారత్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. అమెరికా నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్‌ల కొనుగోలు ఒప్పందంపై రెండు దేశాలు మంగళవారంనాడు సంతకాలు చేశాయి. రూ.32,000 కోట్లు విలువచేసే ఈ డీల్‌కు క్యాబినెట్ ఆన్ సెక్యూరిటీ గతవారంలో అనుమతినిచ్చింది. మొత్తం 31 డ్రోన్‌లలో 15 డ్రోన్లు నావికాదళానికి సరఫరా అవుతాయి. తక్కిన వాటిని ఆర్మీ, వైమానిక దళానికి సమానంగా విభజించనున్నారు.


కాగా, ఈ డీల్ కింద భారతదేశంలో మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (ఎంఆర్‌ఓ) సదుపాయాన్ని కల్పిస్తారు. అమెరికా నుంచి సేకరించే ఈ ప్రిడేటర్ డ్రోన్‌లను చెన్నైలోని ఐఎన్ఎస్ రాజాలి, గుజరాత్‌లోని పోర్‌బందర్, సరసావా, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లలో మోహరించనున్నారు. ఈ డీల్‌ను ఖరారు చేసేందుకు అమెరికా మిలటరీ, కార్పొరేట్ ప్రతినిధులు ఇటీవల భారత్ వచ్చారు. అమెరికా నుంచి భారత్ భారీ డీల్‌కు సంబంధించి ఒప్పందాలపై సంతకాల కార్యక్రమంలో రక్షణ, నేవీ శాఖ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## లూనార్ రీసర్చ్ స్పేస్ స్టేషన్ నిర్మించనున్న చైనా



**బీజింగ్:- నవభూమి:** లూనార్ రీసర్చ్ స్పేస్ స్టేషన్‌ను నిర్మించేందుకు చైనా ప్రణాళిక వేసింది. మానవులతో కూడిన లూనార్ మిషన్‌ను చేపట్టేందుకు కూడా డ్రాగన్ దేశం ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అంతే కాదు.. విశ్వాంతరాల్లో నివాస యోగ్యమైన గ్రహాన్వేషణ కూడా చైనా చేపట్టనున్నది. రాబోయే కొన్ని దశాబ్ధాల్లో ఈ ప్రాజెక్టులకు చైనా రూపకల్పన చేస్తోంది. చైనాకు చెందిన అంతరిక్ష విభాగం స్పేస్ స్టేషన్ నిర్మాణానికి చెందిన వివరాలను వెల్లడించింది. 2024 నుంచి 2050 వరకు అంతరిక్ష పరిశోధన చేపట్టనున్నట్లు చెప్పింది. చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్, చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్, చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ ఆ ప్లాన్‌కు చెందిన ప్రకటన చేసింది. ఇంటర్నేషనల్ లూనార్ రీసర్చ్ స్టేషన్‌ను 2028 నుంచి 2035 మధ్య కాలంలో నిర్మించనున్నారు.

## ఇజ్రాయిల్‌కు థాడ్ యాంటీ మిస్సైల్ సిస్టమ్‌ను అప్పగిస్తున్న అమెరికా



**న్యూయార్క్- నవభూమి:** ఇజ్రాయిల్‌కు అత్యంత శక్తివంతమైన థాడ్ మిస్సైల్‌ను అమెరికా ఇవ్వనున్నది. ఈ విషయాన్ని అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ ధ్రువీకరించింది. టర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్(థాడ్) బ్యాటరీ ద్వారా ఇజ్రాయిల్ ఆయుధ శక్తి పెరగనున్నది. తాజాగా ఇరాన్ తన మిస్సైళ్లతో ఇజ్రాయిల్‌పై దాడి చేస్తున్న నేపథ్యంలో అమెరికా తన థాడ్ క్షిపణి వ్యవస్థను ఇచ్చేందుకు రెఢీ అయ్యింది. అమెరికా రక్షణ దళాలు మాత్రమే ఆ మిస్సైల్‌ను ఆపరేట్ చేయగలవు. ఇజ్రాయిల్‌ను కాపాడుకునేందుకు ఇవ్వడం తప్పడం లేదని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. అక్టోబర్ ఒకటో తేదీన ఇజ్రాయిల్‌పై సుమారు 180 క్షిపణులను ఇరాన్ వదిలిన విషయం తెలిసిందే. అయితే ఆ దాడికి ప్రతీకారం తీర్చుకునే ఆలోచనలో ఇజ్రాయిల్ ఉన్నది. అయితే అదునైన సమయం కోసం ఆ దేశం ఎదురుచూస్తున్నది.

ఇజ్రాయిల్ వైమానిక దళాల్లో ఉన్న లోపాలను కప్పేందుకు థాడ్ మిస్సైల్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయవద్దు అని ఇప్పటికే అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు. ఇరాన్ వద్ద ఉన్న ఫతాహ1 లాంటి బాలిస్టిక్ మిస్సైళ్లను ఎదుర్కొవడంలో థాడ్ క్షిపణి వ్యవస్థ పటిష్టంగా పనిచేయనున్నది. బాలిస్టిక్ క్షిపణులపై అత్యంత ప్రభావంతంగా థాడ్ పనిచేస్తుందని ఉత్పత్తి కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ పేర్కొన్నది. అయితే థాడ్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ రేడార్‌ను అమెరికా కంపెనీ రేతియాన్ డెవలప్ చేస్తున్నది.థాడ్ క్షిపణి వ్యవస్థలో ఆరు ట్రక్కులతో కూడిన లాంచర్లు ఉంటాయి. ఒక్కొక్క లాంచర్‌పై 8 ఇంటర్‌సెప్టార్లు ఉంటాయి. ఆ క్షిపణి ఖరీదు సుమారు వంద కోట్ల డాలర్లు ఉంటుంది. దాన్ని ఆపరేట్ చేసేందుకు కనీసం వంద మంది సిబ్బంది అవసరం ఉంటుంది. రష్యాపై యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్ కూడా ఆ మిస్సైల్ వ్యవస్థ కోసం పడిగాపులు కాస్తున్నది. థాడ్ క్షిపణి వ్యవస్థ కోసం సౌదీ ఆరేబియా ఆర్డర్ కూడా చేసింది.

## కోడి ముందా? గుడ్డు ముందా?.. శాస్త్రవేత్తల సమాధానం ఏమిటంటే..

**న్యూయార్క్-నవభూమి:** కోడి ముందా? గుడ్డు ముందా? స్కూల్ పిల్లల నుంచి మొదలుపెడితే ప్రఖ్యాత శాస్త్రవేత్తల వరకు యావత్తు మానవాళిని వేధించే ప్రశ్న ఇది. ఈ ప్రశ్నకు శాస్త్రవేత్తలు ఎట్టకేలకు సమాధానం కనుగొన్నారు. కోడి కంటే గుడ్లే ముందు తయారయ్యాయని, భూమిపై జీవం ఆవిర్భవించిన సమయంలోనే గుడ్లు సైతం ఏర్పడ్డాయని చెప్పారు. అయితే, ఇవి కోడి గుడ్లు కావట. 60 కోట్ల సంవత్సరాల క్రితం మొదటిసారి గుడ్లు ఏర్పడ్డాయని, అప్పట్లో పాలిచ్చే జంతువులు మినహా అన్ని జంతువులూ గుడ్లు పెట్టేవని చెప్తున్నారు.ఇప్పటి గుడ్లతో పోలిస్తే అప్పటి గుడ్లు చాలా భిన్నంగా ఉండేవని, చాలా చిన్నగా, మనిషి వెంట్రుకల కంటే తక్కువ మందంగా ఉండేవని భావిస్తున్నారు. ఇక కోళ్ల సంగతికి వస్తే.. దాదాపు 5 కోట్ల ఏండ్ల క్రితం గల్లస్ గల్లస్ అనే ఎర్ర అడవి జాతి పక్షుల నుంచి రూపాంతరం చెందాయని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.ఇప్పుడు ఉన్న దేశీయ కోళ్లు మాత్రం దాదాపు 10 వేల ఏండ్ల క్రితం ఉద్భవించాయని గతంలో శాస్త్రవేత్తలు ఓ పరిశోధన ద్వారా గుర్తించారు. కాబట్టి, కోడి ముందా? గుడ్డు ముందా ? అని అడిగితే గుడ్డే ముందని చెప్పవచ్చని, కానీ కోడిగుడ్డు కంటే మాత్రం కోడి ముందు అని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

## ఆంధ్ర లిక్కర్ వ్యాపారంలోకి తెలంగాణ వాసులు.. అదృష్టం అంటే వీరిదే..



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలో ఏ రాష్ట్రం వారు అయినా ఎక్కడైనా మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. దాంతో పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి మరీ ఎక్కడెక్కడ మద్యం టెండర్లు నడుస్తుంటాయో అక్కడ టెండర్లు వేస్తుంటారు. తాజాగా.. ఏపీలో నిర్వహించిన మద్యం టెండర్లలోనూ అదే ట్రెండ్ కనిపించింది. ఏపీతోపాటు తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ నుంచి కూడా వచ్చి టెండర్లు వేశారు. ఈ టెండర్లలో అదృష్టం వారిని సైతం వరించింది. ఏపీలో మద్యం షాపుల టెండర్ ప్రక్రియ నిన్న కొనసాగింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నడిచింది. 26 జిల్లాల పరిధిలో కలెక్టర్లు తమ ఆధ్వర్యంలోని మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహించారు. 3,396 మద్యం షాపులను లాటరీ విధానంలో కేటాయించారు. అయితే.. ఇందులో చాలా వరకు షాపులు పొరుగు రాష్ట్రాల వారికి దక్కాయి. అందులోనూ మహిళలకే ఎక్కువ దక్కడం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా 10.20 శాతం షాపులు మహిళలకే లభించాయి. అత్యధికంగా విశాఖపట్నం జిల్లాలో 31, అనకాపల్లిలో 25, శ్రీకాకుళం, విజయనగరం, నెల్లూరు జిల్లాల్లో 24 చొప్పున దక్కాయి. తిరుపతి పరిధిలో 32 షాపులు ఉంటే 6 మహిళలకే దక్కాయి. అదృష్టం వస్తుందనే ఉద్దేశంతో వారి భర్తలు భార్యల పేర్లతో టెండర్లు వేయడంతో.. వారంతా పిల్లలతో సహా తరలిరావాల్సి వచ్చింది. ఏపీ మద్యం టెండర్లలో తెలంగాణ వారు కూడా అదృష్టం దక్కించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి 96వ నంబర్ షాపు కోసం 132 దరఖాస్తు వచ్చాయి. అలాగే.. 97వ షాప్ కోసం 120, పెనుగంచిప్రోలులోని 81 షాపునకు 110 దరఖాస్తులు వచ్చాయి. అయితే..ఈ మూడు లైసెన్సులు కూడా లాటరీలో తెలంగాణ వాసులకే వచ్చాయి. 96వ నంబర్ షాపు ఖమ్మం జిల్లా ఖానాపురానికి చెందిన చెరుకుపల్లి సత్యనారాయణ దక్కించుకున్నాడు. 97వ నంబర్ షాపు రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన బండి అనూష, 81వ షాపు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన తల్లపల్లి రాజుకు దక్కాయి. ఇక ఏలూరు జిల్లా కుక్కునూరు 121వ నంబర్ షాపు విలీన మండలాల్లో ఒకటైన వేలేరుపాడు మండలానికి చెందిన కామినేని శివకుమారి లాటరీలో దక్కించుకుంది. అలాగే.. ఖమ్మం జిల్లా వాసి కొండపల్లి గణేశ్ అయితే ఏకంగా నలుగు షాపులు దక్కించుకున్నాడు. పుట్టపర్తిలో 1, నంద్యాలలో 3 షాపులు లాటరీలో సాధించాడు. అయితే.. ఈ షాపులు దక్కించుకున్న వారిందరికీ తెలంగాణలోనూ మద్యం షాపులు ఉండడం విశేషం. వీరితో పాటు.. విజయవాడలోని 14, 18వ నంబర్ షాపులు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాహుల్ శివ్‌హరే, అర్పిత్ శివ్‌హరేకు వచ్చాయి. మచిలీపట్నంలో ఓ షాపు కర్ణాటకకు చెందిన మహేష్ బాతేకు.. మరోషాపు ఢిల్లీకి చెందిన లోకేష్ చంద్ దక్కించుకున్నారు. ఒడిశాకు చెందిన మద్యం వ్యాపారులకు శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో రెండేసి షాపులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో 10 మద్యం దుకాణాలు కర్ణాటక, తెలంగాణకు చెందిన వ్యాపారులకు దక్కాయి.

## కొడుకులు దిద్దిన వ్యాపారం... అనిల్ అంబానికీ బిగ్ రిలీఫ్!



**న్యూఢిల్లీ- నవభూమి:** నష్టాల్లో, అప్పుల్లో కూరుకుపోయిన అనిల్ అంబానీకి మంచి రోజులు మొదలైనట్లు కనిపిస్తున్నాయి. రిలయన్స్ పవర్ రుణ రహితంగా మారడంతో పాటు రిలయన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తన రుణాన్ని 87% తగ్గించుకొంది. అయితే... దీనికంతటికీ కారణం ఇద్దరు వక్తులు! వారే... అనిల్ అంబానీ కుమారులు అన్మోల్ అంబానీ, అన్షుల్ అంబానీ! అవును.. రిలయన్స్ పవర్ షేర్లు 5% పెరిగి.. 52 వారాల గరిష్ట స్థాయి రూ.53.65కి చేరుకుంది. దీంతొ చిక్కుల్లో పడిన అనిల్ అంబాన్నీ కీలక పరిణామాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ పునరుజ్జీవం.. కంపెనీలపై మళ్లీ పెట్టుబడి దారుల విశ్వాసాన్ని సూచిస్తుందని అంటున్నారు. ఈ సమయంలో రిలయన్స్ పవర్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2,052.67 కోట్లు దాటింది. ఈ సంచలన మార్పుకు కారణం అనిల్ అంబానీ ఇద్దరు కుమారులైన అన్మోల్, అన్షుల్ అని అంటున్నారు. వీరి వ్యూహాత్మక ప్రమేయమే ఈ కీలక మార్పుకు కారణం అని చెబుతున్నారు. రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ ని పునరుజ్జీవింపచేయడంలో అన్మోల్ నాయకత్వం పనిచేసిందని.. ఆయన నాయకత్వంలో పెట్టుబడిదారుల విశ్వాసం తిరిగి పుంజుకుందని అంటున్నారు. ఇక రిలయన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 60% పెరిగి రూ.336.20కి చేరుకున్నాయి. 2018 నుంచి ఇదే అత్యధిక పెరుగుదల అని చెప్పొచ్చు. ఇదే సమయంలో... రిలయన్స్ ఇన్ ఫ్రా తన ఆర్థిక స్థిరత్వాన్ని బలపరుస్తూ.. ఫారిన్ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల ద్వారా రూ.2,930 కోట్లను సమీకరిం చడానికి ఆమోదం పొందింది. కాగా... అన్మోల్ అంబానీ చిన్ననాటి నుంచీ నాయకత్వ పాత్రలు పోషించారని చెబుతుంటరు. 2014లో రిలయన్స్ మ్యూచువల్ ఫండ్స్ తో ప్రారంభించి.. 2017లో రిలయన్స్ క్యాపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎదిగాడు అన్మోల్. ఇదే క్రమంలో... రిలయన్స్ నిప్పాన్ లైఫ్ అసెట్ మేనేజ్మెంట్ లో తన వాటాను పెంచుకోవడానికి జపాన్ కు చెందిన నిప్పాన్ సంస్థను సులభతరం చేశాయి. ఇతని డైరెక్షన్ లో రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, రిలయన్స్ క్యాపిటల్ అసెట్ మేనేజ్మెంట్ వంటి వెంచర్లు అభివృద్ధి చెందాయి. ఫలితంగా అతడి నికర విలువ రూ.2,000 కోట్లకు చేరింది! ఇక అన్షుల్ అంబానీ విషయానికొస్తే... అమెరికన్ స్కూల్లో తన పాఠశాల విద్యను పూర్తి చేసి, న్యూయార్క్ యూనివర్సిటీలోని ప్రతిష్టాత్మకమైన స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. ఈ బలమైన విద్యాపునాది వ్యాపార ప్రపంచంలో సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కోడానికి అతన్ని సన్నంధం చేస్తుందని చెబుతారు. ఈ యువ అంబానీల నేతృత్వంలోని ఈ సమిష్టి కృషి అనిల్ అంబానీ బిలియనీర్ హోదాకు తిరిగి రావడానికి పునాధి వేసిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తవ్వడం కాదు.. పేల్చేయడమే.. కిమ్ అనుకుంటే.. కాకుండా ఉంటుందా?



**న్యూఢిల్లీ- నవభూమి:** ఆయనేమీ ప్రజాస్వామ్య పాలకుడు కాదు.. ఎన్నికలున్నాయని భయపడే నాయకుడూ కాదు.. మిగతా ప్రపంచం ఏమనుకుంటుందోనని వెనక్కుతగ్గే రకమూ కాదు.. అవసరమైతే అణుబాంబు వేస్తామనే నియంత.. మరి అలాంటివాడు అనుకుంటే కానిది ఏముంటుంది..? దేశ ప్రజల హెయిర్ కట్ నుంచి సరిహద్దుల్లో యుద్ధం దాకా.. దేన్నయినా ఆయనే నియంత్రిస్తారు. ఇక వరదల నియంత్రణలో విఫలమైతే అధికారులను ఉరి తీయడమే.. అలాంటి నాయకుడు ఇప్పుడు మరో ఘన కార్యం చెప్పి చేశాడు. బుడగలాంటి సంబంధాలు కొన్ని దశాబ్దాల కిందటి వరకు ఉమ్మడిగా ఉన్న ఉత్తర-దక్షిణ కొరియాలు ఇప్పుడు ఉప్పు-నిప్పుగా మారిపోయాయి. ఈ ఇంటి మీద వాలిన కాకి ఆ ఇంటి మీద వాలడానికి వీల్లేదన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. అయితే, ఉత్తర కొరియా దుందుడుకు నియంత కిమ్ జోంగ్ ఉన్ చేతిలో ఉంటే దక్షిణ కొరియా ప్రజాస్వామ్య పంథాలో ప్రయాణం సాగిస్తోంది. కాగా, ఉత్తర కొరియా ఇటీవల తమ దాయాది పైకి చెత్త బెలూన్లు పంపింది. దీని వెనుక పెద్ద ప్రణాళికే ఉందట. వాటికి జీపీఎస్ పరికరాలను అమర్చింది. ఏడాదిలోనే 4.44 లక్షల డాలర్ల ఖర్చుతో 6 వేల బెలూన్లను కిమ్ రాజ్య వదిలింది. ఇవి ఏకంగా దక్షిణ కొరియా విమాన సర్వీసులను ఇబ్బంది పెట్టాయి. ఇక దక్షిణ కొరియా డ్రోన్లలో కరపత్రాలు ఉంచి ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్ యాంగ్ లో విడుస్తోంది. అసలే నియంత.. ఆపై అభద్రత.. కిమ్ తిరుగులేని నియంత.. పైగా తీవ్రమైన అభద్రతలో ఉంటారు. ఏ క్షణం ఎటునుంచి ఎవరు దాడిచేస్తారోనని భయంతో బతుకుతుంటాడు. ఇలాంటి సమయంలో డ్రోన్లతో కరపత్రాలు జారవిడవడం ఆయన చిర్రెత్తించింది. దీంతో దక్షిణ కొరియాతో ఉన్న సరిహద్దులను తవ్వేసి.. డ్రోన్లు కాల్చేస్తాం అని హెచ్చరించాడు. దీనిని అమలు చేస్తాడని మాత్రం ఎవరూ ఊహించలేదు. అయితే, అతడు అన్నంత పనీ చేశాడు. దాయాదిని కలిపే రోడ్లను పేల్చి వేయించాడు. ఈ విషయాన్ని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ధ్రువీకరించారు. నిస్సైనిక ప్రదేశం.. రెండు కొరియాల మధ్య కొంత ప్రాంతం నిస్సైనికం. అంటే అటు ఇటు సైనిక సంచారం ఉండదు. కిమ్ తమవైపు సరిహద్దులను పేల్చి వేయించాడు. దక్షిణ కొరియా మాత్రం వారి వైపు రహదారులను కాపాడుతోంది. కాగా, కిమ్ సైనిక ఉన్నతాధికారులు, భద్రతాధికారులతో సమావేశం అయిన మరుసటి రోజే సరిహద్దులను పేల్చివేత చేపట్టారట. ఈ సందర్భంగానే దక్షిణ కొరియా డ్రోన్ల సంచారాన్ని తీవ్రమైన కవ్వింపు చర్యగా అభివర్ణించాడు. మరోవైపు ఉత్తర కొరియా శతఘ్ని దళాన్ని సరిహద్దులకు తరలించారు. ఇదంతా ఎందుకంటే.. దక్షిణకొరియా డ్రోన్ కనిపిస్తే కాల్చివేయాలని. మేమూ తగ్గం..: దక్షిణ కొరియా ఉత్తర కొరియాకు తాము ఏమాత్రం తగ్గబోమని చెబుతోంది దక్షిణ కొరియా. కిమ్ చెబుతున్నదంతా అవాస్తవం అని కొట్టిపారేస్తోంది. తమ భద్రత ప్రమాదంలో పడితే ఉత్తర కొరియాను తీవ్రగా శిక్షిస్తామని హెచ్చరించింది. కాగా, కొరియా ద్వీపకల్పం 80 ఏళ్ల కిందట రెండుగా విడిపోయింది. కానీ, 2000 సంవత్సరంలో రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడ్డాయి. దీంతో రోడ్లను నిర్మించారు. రెండు రైలు మార్గాలనూ ఏర్పాటు చేసుకొన్నారు. వీటికి అత్యంత భారీ భద్రత ఉంటుంది. అయితే, ఉత్తర కొరియా ఎప్పుడైతే అణ్వాయుధాల అభివృద్ధి చేపట్టిందో పరిస్థితులు క్షీణించాయి. రోడ్డు, రైలు మార్గాలు బంద్ అయ్యాయి. వాస్తవానికి సరిహద్దుల్లో రోడ్ల ధ్వంసంపై ఉత్తర కొరియా గత వారమే చెప్పింది. సరిహద్దును పూర్తిగా మూసివేస్తామని వెల్లడించింది. కొరియాల మధ్య ఉన్న రోడ్లు, రైల్వే మార్గాలను నిలిపివేస్తామని పేర్కొంటూ ఈ చర్యను 'ప్రధాన సైనిక చర్య'గా ఉత్తర కొరియా చెప్పడం గమనార్హం.

## కంటెంట్ పిచ్చి.. ఎత్తైన బ్రిడ్జ్ పై నుంచి జారిపడి ఇన్‌ఫ్లుయెన్సర్ మృతి




**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. ప్రతి ఒక్కరి వద్దా స్మార్ట్ ఫోన్లు ఉండటంతో.. రాత్రికి రాత్రే స్టార్స్ అయిపోవాలని చూస్తున్నారు. ఇందుకోసం సోషల్ మీడియాను విచ్చల విడిగా వాడేసుకుం టున్నారు. ఎక్కడున్నాం.. ఏం చేస్తున్నాం..? అవేవీ పట్టించుకోకుండా ప్రాణాలకు తెగించి ప్రమాదకర స్టంట్స్ చేస్తున్నారు.తాజాగా కంటెంట్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో లైక్స్, షేర్స్ కోసం బ్రిటన్‌కు చెందిన ఇన్‌ఫ్లుయెన్సర్ సాహసోపేత స్టంట్ చేశాడు. స్పెయిన్‌లోని అత్యంత ఎత్తైన వంతెనను ఎక్కేందుకు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకోగా.. ఇప్పుడు ఆలస్యంగా బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రిటన్‌కు చెందిన సదరు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ (26) స్పెయిన్‌లోని అత్యంత పొడవైన తలావెరా డి లా రీనాలోని కాస్టిల్లా-లా కేబుల్ బ్రిడ్జ్ ఎక్కేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పట్టుకోల్పోయి కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. అతడి పూర్తి వివరాలు మాత్రం అధికారులు వెల్లడించలేదు. కాగా, ఈ వంతెన ఎక్కడంపై నిషేధం ఉందని స్థానిక అధికారులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వంతెనపైకి పర్యాటకుల్ని అనుమతించడం లేదని స్పష్టం చేశారు. అయితే, కొందరు ఈ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ.. థ్రిల్ కోరుకునే పర్యాటకులు సోషల్ మీడియా కంటెంట్ కోసం తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్నారు. ఫలితంగా ఇలాంటి విషాద కరమైన సంఘటనలు జరుగుతున్నాయన్నారు.

## 1,121 కేజీల భారీ కూష్మాండాన్ని పండించి.. విజేతగా నిలిచిన అమెరికా టీచర్



**న్యూఢిల్లీ- నవభూమి:** గుమ్మడికాయ .. దీన్ని కూష్మాండం అని కూడా అంటారు. ఇది సాధారణంగా 20 నుంచి 30 కేజీలు ఉంటేనే అబ్బో అంటాం. అలాంటిది అమెరికా వాసులు ఈ పరిమాణం గుమ్మడికాయలు చూస్తే అబ్బే అంటారు. అంటే వారికి ఇది చాలా చిన్నవి అన్నమాట. అమెరికాలో గుమ్మడికాయల సాగు ఎక్కువ. కొందరు రైతులు భారీ పరిమాణంలో పండిస్తే.. ఇంకొంతమంది వివిధ ఆకృతుల్లో తీర్చిదిద్దుతుంటారు. అలా పండించిన గుమ్మడికాయలను పదర్శించేందుకు ఏటా ఛాంపియన్ షిప్ కూడా నిర్వహిస్తారు.ఈ సారి కూడా దక్షిణ శాన్‌ఫ్రాన్సిస్కోలోని హాఫ్ మూన్‌బేలో 51వ వరల్డ్ ఛాంపియన్ షిప్ పంప్‌కిన్ వేఆఫ్‌నిర్వహించారు. ఈ పోటీల్లో మిన్నెసోటాలోని అనోకాకు చెందిన ట్రావిన్ జింజర్ అనే హార్టీకల్చర్ టీచర్ భారీ సైజు గుమ్మడికాయతో విజేతగా నిలిచారు. ఆయన పండించి తెచ్చిన గుమ్మడికాయ బరువు ఏకంగా 1,121 కిలోలు. భారీ ఆకారంలో ఉన్న గుమ్మడి కాయ అక్కడి వారిని విశేషంగా ఆకర్షించింది.అమెరికా అంటేనే.. చిత్రవిచిత్రమైన వేడుకలకు నిలయం. అలాంటి పండుగల్లో ఒకటి.. గుమ్మడికాయల మహోత్సవం. ఏటా అక్టోబర్ నెలలో ఈ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిస్తుంటారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం అమెరికా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చి ఈ ప్రదర్శనను తిలకిస్తుంటారు. ఇక ఈ పోటీల్లో గెలుపొందిన గుమ్మడికాయకు.. 'మిస్ పంప్‌కిన్' అవార్డు అందజేస్తారు. అంతేకాకుండా, అతి బరువైన గుమ్మడికాయకు ప్రత్యేక బహుమతి ప్రకటిస్తారు.

## కలలోనూ 'కబుర్లు'.. అమెరికాలో అరుదైన ప్రయోగం సక్సెస్.. నిద్రలో మాట్లాడుకున్న ఇద్దరు



**కాలిఫోర్నియా- నవభూమి:** కలలో ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకోగలరా? ఏం మాట్లాడుకున్నారో మెలకువ వచ్చాక గుర్తుపెట్టుకోగలరా? ఇలాంటివి సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో కాకుండా నిజజీవితంలో సాధ్యమా? అంటే అవుననే అంటున్నది అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన 'ఆర్‌ఈఎంస్పేస్' అనే అంకుర సంస్థ. ఇద్దరు మనుషులు నిద్రలోనే మాట్లాడుకునేలా తాము చేపట్టిన ప్రయోగం విజయవంతమైందని ఈ సంస్థ ప్రకటించింది. సెప్టెంబర్ 24న జరిగిన ఈ ప్రయోగం వివరాలను ఈ సంస్థ తాజాగా వెల్లడించింది.

**ప్రయోగం జరిగిందిలా**

ముందుగా ఇద్దరు వ్యక్తులు వేర్వేరు ఇండ్లలో నిద్రపోయారు. వీరికి సర్వర్, వైఫైతో అనుసంధానమై ఉన్న సెన్సార్‌తో కూడిన పరికరాలను అమర్చారు. మొదటి వ్యక్తి కలలోకి జారుకున్న విషయాన్ని మెదడు తరంగాలను ట్రాక్ చేసి ఈ పరికరం గుర్తించింది. ఈ విషయాన్ని సర్వర్‌కు చేరవేసింది. తర్వాత సర్వర్ 'రెమ్యో' అనే విభిన్న భాష నుంచి 'ఝిలక్' అనే పదాన్ని సృష్టించింది. ఈ పదాన్ని ఇయర్‌బడ్స్ ద్వారా కలలో ఉన్న మొదటి వ్యక్తికి చేరవేసింది.కలలోనే అతడు ఈ పదాన్ని గట్టిగా పలికాడు. అతడి మాట సెన్సార్‌లో స్టోర్ అయ్యింది. ఎనిమిది నిమిషాల తర్వాత రెండో వ్యక్తి కూడా కలలోకి వెళ్లిన విషయాన్ని సర్వర్ గుర్తించింది. మొదటి వ్యక్తి పలికిన 'ఝిలక్' అనే పదాన్ని ఇయర్‌బడ్స్ ద్వారా రెండో వ్యక్తికి సర్వర్ పంపించింది. ఈ పదాన్ని ఆమె కూడా పలికింది. నిద్ర లేచిన తర్వాత కూడా తాను విన్న పదాన్ని చెప్పింది.

**నిద్రపై పరిశోధనల్లో మైలురాయి**

తమ ప్రయోగం విజయవంతమైందని, నిద్రపై పరిశోధనల్లో ఇది కీలకమైన మైలురాయి అని ఆర్‌ఈఎంస్పేస్ సంస్థ సీఈవో మైకేల్ రడుగ పేర్కొన్నారు. తాము అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను శాస్త్రవేత్తలు సమీక్షించాల్సి ఉందని తెలిపారు. భవిష్యత్తులో ఈ సాంకేతికత మన జీవితాల్లో భాగం అవుతుందని, దీని ఆధారంగా అనేక వాణిజ్య పరికరాలు తయారవుతాయని చెప్పారు. కాగా, ఈ ప్రయోగానికి వాడిన సాంకేతికత ఏంటనేది మాత్రం ఈ సంస్థ వెల్లడించలేదు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 హైదరాబాద్ బుధవారం 16 ι అక్టోబర్ ι 2024

# యాక్షన్, స్టన్నింగ్ సీక్వెన్స్‌తో సమంత సిటడెల్ ట్రైలర్




తెలుగు, తమిళం, హిందీ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని పేరు సమంత ఈ భామ నటిస్తోన్న వెబ్ ప్రాజెక్ట్ సిటడెల్‌బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ హీరోగా నటిస్తున్నాడు. సిటడెల్ ఇండియన్ వెర్షన్‌గా వస్తున్న ఈ వెబ్ ప్రాజెక్ట్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. సిటడెల్ నవంబర్ 7న పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా ప్రీమియర్ కానుంది.ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. స్టంట్‌మ్యాన్ బన్నీ, హనీ చుట్టూ తిరిగే కథాంశంతో వెబ్ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో క్లారిటీ ఇచ్చేశారు డైరెక్టర్లు. ట్రైలర్ ఫన్నీ ట్రాక్, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు, అద్భుతమైన విజువల్స్‌తో సాగుతూ.. వెబ్ ప్రాజెక్ట్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడం పక్కా అని చెప్పకనే చెబుతోంది. సమంత మరోసారి తనలోని డిఫరెంట్ షేడ్స్‌ను చూపించబోతున్నట్టు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది.





# ముత్యంలా మెరిసిన మాజీ మిస్ వరల్డ్!

మాజీ మిస్ వరల్డ్..మిస్ ఇండియా మానుషీ చిల్లర్ ఇన్ స్టా సంచలనాల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఫ్యాషన్ ఎంపికల్లో తానో బ్రాండ్ బ్యూటీ. ఎప్పటికప్పుడు తనదైన మార్క్ అప్పిరియన్స్ తో అలరించడం మానుషీ ప్రత్యేకత. మోడలింగ్ లో ఆరితేరిన బ్యూటీ కావడంతో నలుగురిలో మరింత స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. తాజాగా అమ్మడు లాక్మే ఫ్యాషన్ వీక్ లో మరోసారి తనలో బ్యూటీతో మతిపోగొట్టింది. అమ్మడు షోని లైవ్ లో వీక్షిస్తున్న వారంతా? అలా కళ్లర్పకుండా వీక్షించి ఉంటారు. అంతటి బ్యూటీతో మానుషీ అలరిస్తుంది. డార్క్ గ్రీన్ అండ్ పింక్ కాబినేషన్ డిజైన్ లో అమ్మడు మెరుపులా మెరిసింది. పాల నురుగల శరీర సౌందర్యంపై అందమైన డిజైనర్ లో మరింత అందంగా హైలైట్ అయింది. %ూశ్రీంశీ =ఘుం% - వాళ్ల రికార్డులనే చెరిపేసేలా ఓటీటీ లో ప్లాఫ్ రిలీజ్! చేతి మణికట్టుకు పింక్ కాంబినేషన్ ..కాలికి ధరించి హై హీల్స్ అదే రంగులో హైలైట్ చేసింది. పెదాలపై అందమైన నవ్వు షేస్ కి మరింత బ్యూటీని జోడించింది. ర్యాంప్ పై వాక్ చేస్తూ చివరి క్షణాన.. రెండు చేతులు హిప్ పై పెట్టుకుని వయ్యారంగా కెమెరాకి ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.నెటి జనులు తమదైన శైలిలో కామెంట్లు గుప్పిస్తున్నారు. బ్యూటీఫుల్ స్మైల్ అండ్ క్యూట్ ఏంజిల్ అంటూ పొగిడేస్తున్నారు. ఇక మానుషీ కెరీర్ సంగతి తెలిసిందే. డెబ్యూ 'సామ్రాట్ పృధ్వీరాజ్' ఆశించిన ఫలితా న్నివ్వలేదు. అటుపై నటించిన 'గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ' కూడా నిరాశనమే మిగిల్చింది. టాలీవుడ్ వెంచర్ 'ఆపరేషన్ వాలెంటైన్' అదే వరుసలో నిలిచింది. ఈ

# అర్జున్ టీం పుష్ప 2 ది రూల్ స్పెషల్ ప్రీమియర్స్ ప్లాన్.. !



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ అభిమానులతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా%ౌ% మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా పుష్ప స్పెషల్ ప్రీమియర్స్‌కు సంబంధించిన వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఒక్క రోజు (డిసెంబర్ 5న) ముందే పుష్ప 2ను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. ప్రీమియర్స్ ఉండబోతున్నాయట. అంతేకాదు ముంబైలో తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 4న రాత్రి 9:30 గంటలకు గ్రాండ్ షో వేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్.ఇక విడుదల రోజు వేకువ జామునే 1 గంటలకు పెయిడ్ ప్రీమియర్స్ వేయబోతున్నారట. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఇక ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోతుంది.సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఓవియా మరో లక్కీ ఛాన్స్



తమిళ్ బిగ్ బాస్ సీజన్ 1లో పాల్గొని బాగా పాపులర్ అయిన బ్యూటీ ఓవియా. కేరళకి చెందిన ఈ బ్యూటీ కోలీవుడ్ నటిగా కొనసాగుతోంది. అలాగే మలయాళీ, కన్నడ, తెలుగు భాషలలో కూడా ఓవియా హీరోయిన్ గా చాలా సినిమాలు చేసింది. రెగ్యులర్ గా మూవీస్ చేస్తోన్న కూడా స్టార్ హీరోయిన్ రేంజ్ గుర్తింపు అయితే ఆమెకి లేదు. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ 1లో బాగా పాపులర్ అయిన ఓవియా మరల ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. కొద్ది రోజుల క్రితం ఓవియా లీక్డ్ వీడియో అంటూ ఒకటి సోషల్ మీడియాలోవైరల్ అయ్యింది. దీనిపై ఆమె కూడా రియాక్ట్ అవుతూ ఎంజాయ్ అంటూ పోస్ట్ చేసింది. ఓవియా డేరింగ్ గా తనపై జరుగుతున్న సోషల్ మీడియా వేధింపులని ఎదుర్కొంది. దీంతో ఆమెకి తమిళనాట సెలబ్రెటీల నుంచి మద్దతు లభిస్తోంది. అలాగే నెటిజన్లు కూడా ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇలాంటి సమయంలో హీరో లారెన్స్ 'కాంచనా 3' మూవీ సమయంలో ఓవియాతో దిగిన ఫోటోని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటో కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది. అలాగే మరో న్యూస్ కూడా తెరపైకి వచ్చింది. రాఘవ లారెన్స్ సూపర్ హిట్ ఫ్రాంచైజ్ 'కాంచనా' సిరీస్ లో 4వ మూవీని త్వరలో సెట్స్ పైకి తీసుకొని వెళ్లబోతున్నాడు. లారెన్స్ స్వీయ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కనుంది. కాంచన సిరీస్ పై ఉన్న హైప్ నేపథ్యంలో నెక్స్ట్ రాబోయే చిత్రం పైన హైప్ క్రియేట్ అయ్యింది. 'కాంచనా 4' లో కూడా ఓవియాని ఒక హీరోయిన్ గా తీసుకోబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఆల్ మోస్ట్ ఆమెని లారెన్స్ కన్ఫర్మ్ చేశారని అంటున్నారు. అందుకే లారెన్స్ 'కాంచనా 3' మూవీ షూటింగ్ లో ఆమెతో దిగిన ఫోటో షేర్ చేశారనే ప్రచారం నడుస్తోంది. 'కాంచన 4' ఆమె కీలక పాత్రలో చేయబోతోందని అంటున్నారు. అది ఎంత వరకు వాస్తవం అనేదానిపై అధికారికంగా క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ఓవియా తెలుగులో కూడా తరుణ్ కి జోడీగా ఇది నా లవ్ స్టోరీ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది. త్వరలో కాంచన 4 మూవీకి సంబంధించి అఫీషియల్ ప్రకటన రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఓవియా ప్రస్తుతం రెండు తమిళ్ సినిమాలలో నటిస్తోంది. ఆ రెండు షూటింగ్ దశలో ఉన్నాయి. వాటిలో 'సంభవం' అనే సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది.

# ప్రభాస్ బర్త్‌డే కానుక



ప్రభాస్ హీరోగా తెరంగేట్రం చేసిన చిత్రం 'ఈశ్వర్'. 22ఏండ్ల క్రితం విడుదలైన ఈ చిత్రం మాస్ హీరోగా ప్రభాస్‌కి గొప్ప ప్రారంభాన్ని ఇచ్చింది. జయంత్ సి.పరాంజీ ప్రభాస్‌లోని మాస్ యాంగిల్‌ని తొలి సినిమాతోనే అద్భుతంగా ఆవిష్కరించారు. కె.అశోక్‌కుమార్ నిర్మాత. ఈ నెల 23న ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా 'ఈశ్వర్' చిత్రం గ్రాండ్‌గా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ మూవీ ట్రైలర్‌ని కొత్తగా కట్ చేసి రిలీజ్ చేశారు. 'రీ ఇంట్రడ్యూసింగ్ ప్రభాస్' అంటూ వదిలిన 'ఈశ్వర్' ట్రైలర్ ఇప్పుడు అందర్నీ ఆకట్టుకుంటున్నదని చిత్రాన్ని విడుదల చేస్తున్న లక్ష్మీ నరసింహా మూవీస్ వారు ఆనందం వెలిబుచ్చారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులకు మేం ఇస్తున్న కానుక 'ఈశ్వర్' రీరిలీజ్ అని వారు అన్నారు.

# జట్టు నిండా ఆల్‌రౌండర్లు.. సెలెక్టర్లకు కొత్త తలనొప్పులు




**హైదరాబాద్-నవభూమి:** ఈ ఏడాది వెస్టిండీస్‌లో ముగిసిన ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో ట్రోఫీ నెగ్గిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వంటి దిగ్గజాలు ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో వారి వారసులెవరా? అన్న చర్చ సాగుతున్న వేళ బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ద్వారా భారత మేనేజ్‌మెంట్‌కు ఆ ఖాళీలను పూరించే సదావకాశం దక్కింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో బరిలోకి దిగిన యువ భారత ఆటగాళ్లు తమకు అందివచ్చిన అవకాశాలను రెండు చేతులా వినియోగించుకున్నారు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఆశించిన స్థాయిలో రాణించకపోవడం మినహా కుర్రాళ్లు అంచనాలకు మించి రాణించి సెలక్టర్లు, జట్టు యాజమాన్యానికి కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నారు. మయాంక్ యాదవ్ రూపంలో జట్టుకు నిఖార్సైన పేసర్ దొరకగా నితీశ్ రెడ్డి, రియాన్ పరాగ్ ఆల్‌రౌండర్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు 'మేమున్నాం' అంటూ దూసుకొచ్చారు. ఎన్ని అవకాశాలిచ్చినా వాటిని సరిగ్గా వినియోగించుకోలేక చతికిలపడుతున్న సంజూ శాంసన్.. చివరి మ్యాచ్‌లో శతకంతో చెలరేగి తన స్థానాన్ని పటిష్టపరుచుకున్నాడు.

జడేజా రిటైర్మెంట్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో భారత్‌ను వేధించే ఆల్‌రౌండర్ల కొరతకు ఈ సిరీస్‌తో ముగింపు పడ్డట్టే! నితీశ్ కుమార్ రూపంలో జట్టుకు పేస్ ఆల్‌రౌండర్ దొరికాడు. ఢిల్లీలో జరిగిన రెండో టీ20లో 41 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చి అతడు.. 34 బంతుల్లోనే 74 పరుగులతో సత్తా చాటాడు. అంతర్జాతీయ కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్నప్పటికీ బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగి జట్టు శాసించే స్థితిలో నిలిపాడు. ఇదే మ్యాచ్‌లో అతడు బంతితోనూ రెండు వికెట్లు పడగొట్టాడు. మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ బ్యాట్‌తో అవకాశాలు రాకపోయినా బౌలింగ్‌లో మాత్రం రాణించాడు. అభిషేక్ శర్మ బ్యాట్‌తో విఫలమైనప్పటికీ బౌలింగ్‌లో తన గురువు యువరాజ్ సింగ్ బాటలో నడుస్తున్నాడు. పెద్దగా అవకాశాలు రాకపోయినా రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్ సైతం ఆల్‌రౌండర్ల స్థానాన్ని భర్తీ చేసే యత్నం చేశారు.

# రంజీ ట్రోఫీ ఎలైట్ సీజన్.. ఓటమితో ఆరంభించిన హైదరాబాద్



**హైదరాబాద్-నవభూమి:** దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీ ఎలైట్ 2024-25 సీజన్‌ను హైదరాబాద్ ఓటమితో ఆరంభించింది. స్థానిక జింఖానా గ్రౌండ్స్ వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 126 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్.. తొలి ఇన్నింగ్స్‌లో 343 పరుగులకు ఆలౌట్ కాగా హైదరాబాద్ 248 పరుగులకే కుప్పకూలింది.అనంతరం గుజరాత్ రెండో ఇన్నింగ్స్‌లో 201 రన్స్ చేయగా 297 పరుగుల ఛేదనలో హైదరాబాద్ 170 పరుగులకు ఆలౌట్ అయి భారీ పరాభవాన్ని మూటగట్టుకుంది. ఆ జట్టు బ్యాటర్ మనన్ హింగ్రజియాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక మిగిలిన మ్యాచ్‌లలో హిమాచల్ ప్రదేశ్, సర్వీసెస్ హర్యానా, కేరళ, తమిళనాడు, బరోడా, విదర్భ విజయాలు సాధించాయి. ఈ టోర్నీలో రెండో అంచె పోటీలు ఈనెల 18 నుంచి మొదలవుతాయి.

# 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ ఈవెంట్.. సిల్వర్ మెడల్ గెలిచిన సోనమ్ మస్కర్




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ షూటింగ్ వరల్డ్‌కప్‌లో ఇండియాకు పతకం వచ్చింది. షూటర్ సోనమ్ ఉత్తమ్ మస్కం సిల్వర్ మెడల్ గెలిచింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో ఆమెకు మెడల్ కొట్టింది. ఆ ఈవెంట్‌లో 252.9 పాయింట్లు ఆమె స్కోర్ చేసింది. చైనాకు చెందిన షూటర్ యుటింగ్ హువాంగ్ స్వర్ణ పతకం, ఫ్రాన్స్‌కు చెందిన ముల్లర్ కాంస్య పతకాలు గెలిచారు. 167.7 పాయింట్లతో తిలోత్తమ సేన్ ఆరవ స్థానంలో నిలిచింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**